జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 195 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

**నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్**

న్యూఢిల్లీ,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం,

మిగతా1 2లో..

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ

మిగతా 2లో..


# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

## ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు

### ఒక రాష్ట్రం తరువాత మరో రాష్ట్రం

### కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ




న్యూఢిల్లీ,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు ఢిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే

మిగతా 2లో..

## కొడుకు పెళ్లి రిసెప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

**రైతుల సంక్షేమంకోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం**

**సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి**



హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ. 2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు

మిగతా 2లో..



# కొత్త ఎడ్యుకేషన్ పాలసీ

## సీఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

### తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉ న్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం

మిగతా 2లో..

## ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా పట్టించుకోరా?

**కృష్ణా జలాల వాటా వదులకోమన్న సిఎం చేస్తున్నదేంటి?**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపి వినోద్**

హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి):



అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తుంటే.. ఇప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపో వడంపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అంశంపై తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. కృష్ణా ట్రిబ్యునల్ 2013లో అల్మట్టి ప్రాజెక్టు ఎత్తుకు సంబంధించి తీర్పు ఇచ్చింది. సమైక్య

మిగతా 12లో..

# హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

## దిశ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ- మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది.

మిగతా 12లో..

## జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి
# గెలిపిస్తా

- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్
- అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు
- పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే
- కేటీఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి



హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తానని కెటిఆర్‌కు మంత్రి పొంగలేటి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కెటిఆర్ ఆలోచించాలని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కెటిఆర్ ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ మంత్రి పొంగులేటి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఎన్ని సీట్లు- వచ్చాయో స్థానిక ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అన్నే సీట్లు- వస్తాయని పొంగులేటి ఎద్దేవా చేశారు. గురువారం మంత్రి

మిగతా 2లో..

## దసరా ప్రయాణికులకు శుభవార్త

**7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసీ**

హైదరాబాద్, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని

మిగతా 12లో..

## డిపి స్కూల్లో విద్యార్థిపై తోటి విద్యార్థుల దాడి

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాచారం సీఐపై బదిలీవేటు**

హైదరాబాద్, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిపై దాడి ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలపై నాచారం సీఐపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. పుట్టిన రోజున.. బర్త్‌డే బంప్స్ పేరిట తోటి విద్యార్థులు చేసిన వికృత చేష్టలతో

మిగతా 12లో..

# అతలాకుతలం

- మరోమారు నగరంలో భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు
- వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు
- రాగల మూడురోజులు భారీ వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): నగరంలో మరోసారి భారీ వర్షం అతలాకుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ- కారిడార్‌తో పాటు- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు- వర్షం

మిగతా 2లో..



# సంపాదకీయం

## అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

# అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు- సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీ-మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కొత్త ఎడ్యుకేషన్ పాలసీ

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.



# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

మొదటిపేజీ తరువాయి..

అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

# జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు- వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది.. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంగా ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ కాంగ్రెస్. నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని పొంగులేటి అన్నారు. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలను కున్నారు కానీ.. పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే.. మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి సమస్య, మీ బిడ్డ సమస్య ను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది.. ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, గురించి నేను మాట్లాడను. కేటీఆర్.. ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు. తల కిందులూ పెట్టిన పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే సీట్లు- వస్తాయని పొంగులేటి అన్నారు.

# యూరియా వైఫల్యం కేంద్రానిది

## ప్రభుత్వంపై బురదజల్లుతున్న బీఆర్ఎస్

## మండిపడ్డట్ట మంత్రి సీతక్క

ఖమ్మం,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, వైరా మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేసి బదనాం చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిందలు వేస్తోందని ఆమె అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని విమర్శించిన మంత్రి సీతక్క, తాము భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

# కొడుకు పెళ్లి రిసెప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి..

ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

# హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

మొదటిపేజీ తరువాయి..


నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీ-వల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టు-కుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు- అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని సూచించారు. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ- హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. దిశ సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్ సహా పలువురు నేతలు, కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.






## వికలాంగుల పెన్షన్ పెంచాలి

**- ఖానాపూర్ తహసిల్ కార్యాలయంలో ధర్నా ఎమ్మార్వోకు వినతి పత్రం**





**ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** జాతీయ ఎంఆర్పిఎస్ వికలాంగుల సంక్షేమం కోసం తలపెట్టిన ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయంలో వికలాంగుల పెన్షన్లు పెంచాలంటూ ధర్నావినతి పత్రాలు అందజేసే కార్యక్రమం పిలుపు మేరకు ఖానాపూర్ మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు ఎండి రహీమ్ ఆధ్వర్యంలో వికలాంగులు తాసిల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు పలికారు ఎమ్మార్పీఎస్ ఖానాపూర్ మండలం రవి నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ సాగర్ మాస్ మీడియా నాయకులు నందిరామయ్య మద్దతు పలుకుతూ న్యాయమైన వికలాంగుల కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ మేరకు స్థానిక ఎమ్మార్వో సుజాత రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు 4వేల పెన్షన్ 6వెల చేయాలంటూ 2వెల పెన్షన్ 4వేలు చేయాలని కొత్త పెన్షన్లు ఒంటరి మహిళ బీడీ కార్మికుల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రత్యేక హోదా కల్పించాలనిఅన్నారు ఎంఆర్పిఎస్ పిలుపు సో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వికలాంగుల శాఖ అధ్యక్షులు రహీం తెలిపారు న్యాయమైన వికలాంగుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలోవకీల్ చందపాషా జావీద్ మజీద్ ఎస్ డి రఫీ సిద్దిక్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధి కనబడడం లేదా ?

**- రాజుర కాంగ్రెస్ నాయకుల వెల్లడి**



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలో జరిగిన అభివృద్ధి టిఆర్ఎస్ నాయకులు కనబడడం లేదా అని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నిమ్యా నాయక్ తో పాటు పలువురు నాయకులు ప్రశ్నించారు ఇటీవల రాజు రా లొ పల్లె దవఖాన పలుఅభివృద్ధి పనులకు ఎంపీ స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రారంభం చేశారని తెలిపారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ గ్రామంలో రోడ్ల అభివృద్ధి లకు నిధులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేటాయించడం జరిగిందన్నారు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బసౌకర్యంతో పాటు కొత్త రేషన్ కార్డులు కంట్రోల్లో సన్న బియ్యం గ్యాస్ సబ్సిడీ కళ్యాణ లక్ష్మి ఆరోగ్యశ్రీ కనపడడం లేదా అన్నారు 10 ఏండ్ల వారి పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని టిఆర్ఎస్ వాళ్లు విమర్శించడం సిగ్గుచేటని ఆరోపించారు ఉమ్మడి రాజురా గ్రామపంచాయతీ రాజురా బావాబురార్ ఆర్ తొ పాటు పలు తండాల పంచాయతీలలో పల్లె దావకానతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు ఎమ్మెల్యే ద్వారా ఎంతో అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు అనవసర ఆరోపణలు టిఆర్ఎస్ చేయరాదని హెచ్చరించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం రవి శెట్టి సంజీవ్ఇతర నాయకులు పాల్గొన్నారు


## గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు భావి తరాలకు తెలియజేయాలి

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** గిరిజనుల సంస్కృతి సంప్రదా యాలు అందరికీ ఆదర్శం అ ని, వాటికి సంబంధించిన రచ నలు పుస్తకాలను భావి తరా లకు అందించేలా వాటిని మా తృ భాషలోకి అనువదించి భద్రపరచాలి అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కోరారు. బుధవారం హైద్రాబాద్లోని గిరిజన సంక్షేమ శాఖ వారిచే నిర్వహించబడుతున్న గిరి జన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థను సందర్శించారు. అందులో ఉన్న రచనలు, పుస్త కాలను పరిశీలించారు. హైమన్ డార్ఫ్ అనే రచయిత గిరిజనుల గురించి,గిరిజనుల సంస్కృతి జీవిన విధానాలు గురించి రచించిన "ది రాజ్ గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్" అనే పుస్తకం చదివి మంత్ర ముగ్దుడై భావి త రాలకు ఈ రచనలు, ఈ జ్ఞాన సంపద అందించేలా వాటిని స్థానిక భాషల్లోకి అనువదించి భద్రపరచాలి అని అధికారుల ను ఆదేశించారు. మన సం స్కృతి, జీవన విధానాలు భవి ష్యత్ తరాలకు ఆదర్శం అని అన్నారు. లైబ్రరీలో ఉన్న గిరి జన కళాకృతులు, పెయింటింగ్లను పరిశీలించి వాటి అ మ్మకాలు ఎలా జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకొన్నా రు. ప్రజలకు చేరువ చేసే విధంగా గిరిజన ఉత్పత్తుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరినట్టు తెలిపారు.

## బోధన్ ఎమ్మెల్యేను సన్మానించిన ఆదిలాబాద్ కాంగ్రెస్ నేతలు





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని గు రువారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఇ టీవల కాంగ్రెస్ పార్టీలోకి రీ ఎంట్రీ అయిన మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్,మాజీ టిపీసిసి ప్రధాన కార్యదర్శి గం డ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ సంజీవ్ రెడ్డి, వీ రితో పాటు పలువురు నాయ కులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- సంఘటనల ఆధారంగా అవగాహన కల్పించాలి - మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వాసు**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం దాబాలో మృతి చెందిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్నివిధాలలుగా ఆదుకోవాలని గురువారం మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వాసు డిమాండ్ చేశారు. ఆయన మీడియా విలేకరులతో మాట్లాడారు.. నలుగురు యూరియా కాలి సంచులను కడిగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి ముగ్గురు చిన్నారులు, ఒక మహిళ చనిపోవడం అత్యంత బాధకరమన్నారు. అధికారులు గ్రామంలో ఇటివంటి సంఘటనల ఆధారంగా అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చూడాలన్నారు.

వాగులు, వంకల వద్దకు పోతున్న అమాయక ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. నలుగురు ఒకేసారి మృత్యువాత పడటంతో ఆ కుటుంబాలు కోలుకోలేని పరిస్థితుల్లో చిన్నాభిన్నం అవుతున్నాయని తెలిపారు. వారిని ఓదార్చే దానికి హృదయాలు సరిపోవడం లేదన్నారు. వారి కన్నీళ్లకు అవుదులు లేవని పోయిన వారిని తెచ్చే భగవంతుడు లేకున్నా ఆ సంఘటన వల్ల నష్టపోయి మానసికంగా కృంగిపోతున్న వారిని ఆర్థిక సహాయం సహాయం ఇచ్చి ఆదుకోవాలని,కాపాడాలని ప్రోత్సాహించాలని పేర్కొన్నారు.

## సింగరేణి గ్లోబల్ విస్తరణ ప్రాజెక్టులకు

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం

**- ముంబయిలో ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టితో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ భేటీ**
**- సింగరేణి విస్తరణ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వాలని కోరిన సీఎండీ ఎన్.బలరామ్**
**- సింగరేణి అభివృద్ధి ప్రాజెక్టుల్లో పాలుపంచుకుంటామన్న ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి**
**- దశాబ్దాలుగా సింగరేణికి లీడ్ బ్యాంక్గా వ్యవహరిస్తున్న ఎస్బీఐ**



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గురువారం ముంబయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీజీఎం శైలేష్ ఉన్నితన్ లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. "సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించబోతోందని, ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించిందని, దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతోంది. సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించిందని, అలాగే పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది" అని ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామని, ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణితో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు.

**ఎస్బీఐతో దశాబ్దాల బంధం.......:**

సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75 శాతం కార్మికులకు ఎస్బీఐలో నే ఖాతాలు ఉన్నాయి.

అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్బీఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

## ప్రజలు అందరూ కూడా తమ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**






**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** ప్రజలు అందరూ కూడా తమ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యం ఉంటుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్షంలో భాగంగా గురువారం మంచిర్యాల పట్టణం రామ్ చెరువు కట్ట పై బతుకమ్మ ఘాట్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ నాయకులు పాల్గొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలు , చెత్తను తొలగించి ఘాట్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు దేశ వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నేడు మంచిర్యాల రామ్ చెరువు కట్ట బతుకమ్మ ఘాట్ పరిసరాల ప్రాంతాల్లో రానున్న బతుకమ్మ పండుగ నేపథ్యంలో స్వచ్ఛ్ భారత్ నిర్వహించి చెత్త, ప్లాస్టిక్ , ఇతర వ్యర్థాలు తొలగించి శుభ్రం చేయడం జరిగిందన్నారు . మోదీ జన్మదినం సందర్భంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, పట్టి వెంకట కృష్ణ, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, వైద్య శ్రీధర్, బొద్దున మల్లేష్, వేలుముల దుర్గా ప్రసాద్, తోట మల్లికార్జున, మట్టుపల్లి జయరామ రావు, పచ్చ వెంకటేశ్వర్లు, మోతె సుజాత, కర్ర లచ్చన్న, బెల్లంకొండ మురళి, గాజుల ప్రభాకర్, బోయిని దేవేందర్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, అర్నకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావును ఘణంగా సన్మానించిన రాణి దుర్గావతి మహిళ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ పట్టణంలోని మా జీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా స మితి రాష్ట్ర అధ్యక్షులుసోయం బాపూరావు ను గురువారం రా ణి దుర్గావతి మహిళ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మ ర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సోయం బాపూరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. సోయంతో పాటు రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెడ్మకి ఆనంద్ రావును శాలువాతో సన్మానించారు. అనంతరం తమ సమస్యలు ప్రభుత్వం, ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లా లని వినతి పత్రాన్ని అందజేశారు.

తమ సొసైటీ ద్వారా వెను కబడిన ఆదివాసీ ప్రజల కోసం మరిన్ని సేవ కార్యక్రమాలు చే పట్టడానికి ప్రభుత్వం ద్వారా వచ్చే నిధుల నుండి కొన్ని నిధు లను తమ సొసైటీకి కేటాయిం చే విధంగా చర్యలు తీసుకోవా లని కోరగా, సానుకూలంగా స్పందించిన మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. సొయం ను కలిసిన వారిలో సొసైటీ అధ్యక్షురాలు గేడం జంగుబా యి, ఉయిక తులసి బాయి, కుమ్ర అనసూయ, మెస్రం శ కుంతల, గేడం లీలావతి, కో ట్నాక్ తనుబాయి, పెందూర్ యశోద, ఆర్కా రాంబాయి, ఆడే సందుర బాయి వెడ్మ లక్ష్మిబాయి తదితరులు ఉ న్నారు.

## స్లేట్ పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**జన్నారం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో గురువారం రోజున ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 17 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎస్.ఐ గొల్లపెల్లి అనూష,ఎంఈవో విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,స్లేట్ విద్యా సంస్థల ఛైర్మెన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే ,స్పోర్ట్స్ కోటా లో ప్రభుత్వ ఉద్యోగాలు సాదించవచ్చని తెలిపారు. ఈ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో జిల్లా నలుమూలల నుండి దాదాపు సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి, ప్రిన్సిపల్ సిరీన్ ఖాన్, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ యాకూబ్, అబ్జర్వర్ పనిరాజా, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నగరపాలక సంస్థలో రెండవ రోజు స్వచ్ఛత హి సేవ -2025 కార్యక్రమం

**- రాంనగర్ మున్సిపల్ పార్కును మాస్ క్లీన్ డ్రైవ్ ఏర్పాటు చేసి పార్కును శుభ్రం చేశారు**



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరపాలక సంస్థలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము దేశవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించిన స్వచ్ఛత హి సేవ -2025 కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో రెండవ రోజు గురువారం మెప్మా, ఎస్ హెచ్ జి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో రాంనగర్ లోని మున్సిపల్ పార్కును మాస్ క్లీన్ డ్రైవ్ ఏర్పాటు చేసి పార్కును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కే సంపత్ కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా గోదావరి ఘాట్లు, పబ్లిక్ ప్లేస్ లో, మార్కెట్ ఏరియా, బస్సు స్టాండ్ ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా ,ప్రధాన కూడళ్ళలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయడంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ బి రాజ మనోహర్, మేనేజర్ ఎస్ కరుణాకర్, ఆర్ఓ శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, హెల్త్ అసిస్టెంట్ ఎండి ఇర్ఫాన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు జి ప్రశాంత్, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా, ఎస్ హెచ్ జి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టు జాబితాను సరి చేయాలి

**- బిఎల్ఓల సమావేశంలో ఎమ్మార్వో సుజాత రెడ్డి వెల్లడి**




**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలో రానున్న స్థానిక ఎన్నికల దృశ్య కొత్తగా రూపొందించిన ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సరిదిద్దాలని మండల తాసిల్దార్ సుజాత రెడ్డి అన్నరు గురువారం మండల తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ ఓ సమావేశం ఏర్పాటు చేశారు బూతుల వారిగా అప్పగించిన ఓటర్ లిస్టులో చనిపోయిన వారిని గుర్తించు తొలగించాలని అలాగే రెండు చోట్ల నమోదు చేసుకున్న వారిని కూడా గుర్తించ తొలగించాలని అన్నారు పెళ్లయిపోయిన ఆడపడుచులను ఇక్కడ నుండి వేరే చోటికి వెళ్లిపోయిన అడ్రస్సు మార్పులైన వాటిని గుర్తించి సరి చేయాలని సూచించారు ఈ మేరకు ఖానాపూర్ మండలం కు సంబంధించిన గ్రామాల గ్రామపంచాయతీ బూత్ లతో పాటు పట్టణంలోని బూతు లెవ ల్ అధికారులు పాల్గొన్నారు సంబంధించిన పలు సూచనలను సవరణలు ఎమ్మార్వో సుజాత తెలిపారు సీనియర్ అసిస్టెంట్ సబితా స్థానిక పట్టణ రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నగేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేదరి వృత్తిని కనుమరుగు చేస్తున్న ప్లాస్టిక్ భూతం

**- ప్లాస్టిక్ ఉత్పత్తులపై నిషేధం విధించాలి**
**- రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం సహాయ ప్రచార కార్యదర్శి పిల్లి నరేష్**
**- ఇచ్చోడలో ఘణంగా ప్రపంచ వెదురు దినోత్సవం**



**ఇచ్చోడ, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ వెదురు దినోత్సవాన్ని గురువారం ఇచ్చోడలో స్థానిక శ్రీ లక్ష్మి రాజరాజేశ్వర బాంబు అండ్ బల్లిస్ మర్చంట్ షాప్ వ ద్ద ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేద రి మహేంద్ర సంఘము రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శి పిల్లి నరేష్ మాట్లా డుతూ అడవిలో నుండి వెదురు బొంగులను తెచ్చుకొని కులవృత్తి చేసే మేద రులకు ప్లాస్టిక్ రంగము వచ్చి కులవృత్తి కనుమరు గైందని, కులవృత్తి అల్లికలకు గిట్టుబా టు ధర లేక సతమతమవుతు న్నారని, వాటికి ఆదరణ లభిం చడంలేదని అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి పై నిషేధం విధించి, దానిని పూర్తిగా రద్దు చేయా లని డిమాండ్ చేశారు. మేదరులు ఆర్థిక సామాజిక రా జకీయ రంగాలలో అత్యంత వె నుకబడి ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక కమిటీ వేసి మేదరులను ఎస్ టి జాబి తా లో చేర్చాలని డిమాండ్ చేశారు. మేదర కార్పొరేషన్ ఏర్పాటు చేసి మేద రులకు ఫెడరేషన్ ద్వారా నిధులను మేదర పింఛన్ పేరిట కులవృ త్తిదారులకు 6000 పెన్షన్ ఇ వ్వాలని విజ్ఞప్తి చేశారు. మేదర కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పా టు చేసి కార్పొరేషన్ లో మేదరి కులంలో మేదరులకు ప్రాధాన్య త ఇవ్వాలని కోరారు. జిఓ నం 326 ప్రకారం ప్రతి మేదరి కు టుంబానికి ప్రభుత్వం సంవ త్సరానికి 2000 పచ్చి వెదురులను అందజేయాలని అన్నా రు. మేదరి కులంలో బీసీ కా ర్పొరేషన్ ద్వారా ఇళ్లు లేని వా రిని గుర్తించి వారికి స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మాణం కోసం ఆర్థిక సహాయాన్ని అం దించాలని కోరారు. ఈ ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భం గా పై డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి మేదర జాతిని ఆదుకో వాలని కోరారు.

# మత్తు కాదు! భవిష్యత్తు ముఖ్యం!

- యువతే దేశ భవిష్యత్తు - కలెక్టర్ బాదావత్ సంతోష్
- మత్తు పదార్థాలకు'నో'చెప్పండి - ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్






**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమ లక్ష్యమని, విద్యార్థులు మత్తుక కాకుండా భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ యువతకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నెల్లికొండ రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో డ్రగ్స్ వాడకంతో కలిగే మానసిక, శారీరక, సామాజిక ప్రభావాలపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని,డ్రగ్స్ చదువుపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని,డ్రగ్స్ వ్యసనానికి లోనైనవారు నేరాలకు పాల్పడే అవకాశముందని డ్రగ్స్ ప్రభావం ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఉండేదని, అయితే ఇప్పుడు అది గ్రామీణ ప్రాంతాలకుకూడా విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని గ్రామ సంస్కృతి, సాంప్రదాయాలు డ్రగ్స్ వల్ల దెబ్బతినేప్రమాదం ఉందని పేర్కొన్నారు.విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని క్రమ శిక్షణతో చదువుకుంటూ విద్యార్థులు ముందుకు సాగాలనినా,డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మించడంలో సైనికుల్లా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. -మత్తు పదార్థలకు 'నో ' చెప్పండి:అనంతరం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా మరియు వాడకం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠినమైనచర్యలు తీసుకుంటుందని విద్యార్థులు, ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించితెలిస్తే నిర్భయంగా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని,అందుకు 100 లేదా 112 నంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని, మీరు ఇచ్చే సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.విద్యార్థులు సమాజాన్ని మార్చగల శక్తికలవారని,డ్రగ్స్ ను తిప్పికొట్టడంలో విద్యార్థులందరు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. దేశ భవిష్యత్తు, ఆరోగ్యంగా, సుస్థిర ఆలోచనలతో ఎదగాలని డ్రగ్స్ అనే అగ్ని నుంచి మీరే మిమ్మల్ని రక్షించుకోవాలి పోలీసులు అధికారరులు మీకు అండగా ఉందని ధైర్యంగా ముందుకు రావాలనిఅన్నారు. అనంతరం డ్రగ్స్ రహిత అవగాహన గోడవ పత్రికను ఆవిష్కరించి, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్రగ్స్ రహితపై చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్,డిఎస్పి బుర్రి శ్రీనివాసులు,సీనియర్ లెక్చరర్లు,అకాడమిక్ మానిటరింగ్ కో-ఆర్డినేటర్ అంజయ్య, కళాశాల యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వనిత, సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ గోవర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఏ గతంలో మా పిల్లల భవిష్యత్తును నాశనం చేసింది

- గత ప్రభుత్వంలో సీట్లను కోట్లకు కోట్లకు అమ్ముకునేది మీరే
- 3 కోట్లు పెట్టి సీట్లు కొనుక్కునే దానికంటే మూడు కోట్లు పెట్టి మంచి వ్యాపారం చేసుకునే వారం కదా డబ్బులు ఉంటే
- కేటీఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలంటున్న గ్రూప్ -1 విద్యార్థుల తల్లిదండ్రులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రూప్-1విద్యార్థులపై అసత్య ప్రచారాలు చేస్తున్న కేటీఆర్ ఖబర్దార్ అంటూన గ్రూపు -1 విద్యార్థుల తల్లిదండ్రులు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నోసార్లు ఎగ్జామ్ లను రద్దు చేసింది మీ ప్రభుత్వంలోనే మీరే మళ్లీ ఇప్పుడు అధికారం పోయిందని విద్యార్థులకు 3 కోట్లు ఇచ్చి సీట్లు ఇస్తున్నారని విషము చిమ్ముతున్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడంలో బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే తగును3కోట్ల రూపాయలు ఇచ్చి సీట్లు కొనుక్కునే దానికంటే అదే మూడు కోట్లు పెట్టి మంచిగా వ్యాపారం చేసుకొని సంతోషంగా కుటుంబంతో ఉండేవారము కదా ఆ 3 కోట్లు లేకనే కష్టపడి చెమటోర్చి పొలాలను అమ్ముకొని బంగారంను అమ్ముకొని మాపిల్లలను చదివిస్తుంటే మీరు గద్వాలలో 13వతారీకు కేటీఆర్ గద్వాల గర్జన సభలో మాట్లాడుతూ తప్పుడు విషప్రచారం చేస్తున్నారు.మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని గ్రూప్ -1విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇంతకుముందు మీ ప్రభుత్వంలో మాపిల్లల భవిష్యత్తు నాశనం చేసింది చాలక మల్ల విష ప్రచారం చేస్తున్న కేటీఆర్. మా పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే ర్యాంకులు సాధించలేనటువంటి విద్యార్థులను నీతో పెట్టుకుని ఈ విధంగా విష ప్రచారం చేయడం ఎంతవరకు కరెక్ట్ నీవుసరైనటువంటి నాయకుడవైతే దమ్ముంటే కరెక్ట్ గా రుజువు చూపించాలి లేకపోతే మేమన్న మా పిల్లలు కష్టపడి ఏవిధంగా చదివినారో ప్రతీది మేము చూపిస్తాం.నీవు కరెక్ట్ ప్రూఫ్ చూపిస్తే మంచిది లేకపోతే తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలి మీరు మీ ప్రభుత్వంలో జాబులు ఇవ్వలేకనే మాపిల్లల భవిష్యత్తును గతంలో ఎన్నో సార్లు నాశనం చేసినారు.ఈప్రభుత్వంలోనైనా మాపిల్లల భవిష్యత్తు మారుతుంది అనుకుంటున్నా సమయంలో తప్పుడు ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందం చెందుతున్నావు నీవు మాట్లాడే ప్రతి మాట అది ఎంతవరకు కరెక్ట్ అనేది ఆలోచన చేసుకో మీకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ మీకున్నటువంటి గౌరవం మర్యాదలు పోగొట్టుకోవద్దు అని గ్రూప్-1విద్యార్థులు తల్లిదండ్రులు హెచ్చరిస్తూ మాట్లాడుతున్నారు.కేటీఆర్ జాగ్రత్తగా లేకపోతే మీపార్టీ పూర్తిగా నాశనం అయిపోతాదని తెలిపారు.

# గువ్వలను కుట్రపూరితంగా ఓడించారు

- విజయవంతమైన బైక్ ర్యాలీ
- కేటీఆర్ 28న దేనికి వస్తున్నాడు
- బిజెపితోనే.. దేశం అభివృద్ధి సాధ్యం
-మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్





**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** గువ్వల బాలరాజును గత ఎన్నికల్లో నమ్మిన నాయకులే కుట్రపూరితంగా ప్రణాళిక వేసి, నా వెంటే ఉండి నమ్మించి మోసం చేయడం ద్వారా ఓడిపోవడం జరిగిందని,బిజెపి పార్టీతోనే దేశంలోని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బి ఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరిన విషయం విధితమే.. కాగా బుధవారం మొదటిసారి అచ్చంపేట గడ్డకు వస్తున్న నేపథ్యంలో బిజెపి పార్టీ శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి గువ్వల బాలరాజు,ఆచారి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో నిన్న రాత్రి బిజెపి శ్రేణులకు జోష్ నింపుతూ ప్రసంగించిన గువ్వల బాలరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది నా వద్దే ఉంటూ, కుట్ర పూరితంగా వ్యవహరించిన సందర్భంలోనే నేను ఓడిపోవడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఆరోపించారు. దేశంలో నరేంద్ర మోడీ కరిష్మా నాయకత్వంలో ప్రజల సంక్షేమ పాలన జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అచ్చంపేట ప్రాంతానికి బిజెపిలో చేరిన తర్వాత మంచి రోజులు చూసుకుని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ పురస్కరించుకొని, తెలంగాణ విమోచన దినోత్సవం.. విశ్వకర్మ జయంతి సందర్భంగా మంచి రోజు చూసుకొని అచ్చంపేటకు రావడం జరిగిందన్నారు. ఈనెల 28వ తేదీ నాడు అచ్చంపేటకు కేటీఆర్ వస్తున్నాడని.. అచ్చంపేట ప్రాంతానికి దేనికొరకు వస్తున్నారని గువ్వల ప్రశ్నించారు. గతంలో ఉమామహేశ్వర ప్రాజెక్టు పైలాన్ ప్రారంభోత్సవానికి.. బహిరంగ సభకి కేటీఆర్ రాకపోవడం ద్వారానే నా ఓటమికి ప్రధాన కారణమన్నారు. దుష్టశక్తులన్నీ ఏకమై కుట్రపూరితంగా ఓడించారన్నారు. అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకులు ఆచారి మాట్లాడుతూ అచ్చంపేట గడ్డలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సీఎం అవ్వడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మంగ్యా నాయక్, సీనియర్ నాయకులు మండికారి బాలాజీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు బల్మూరు జానకి, రేణయ్య, శంకర్ మాదిగ,శ్రీనివాస్ గౌడ్ నాయకులు కార్యకర్తలు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గువ్వల బాలరాజ్ పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పర్యటనను విజయవంతం చేసిన.. నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అచ్చంపేట నియోజకవర్గం బిజెపి నాయకులు గురువారం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఫేషియల్ రిజిస్ట్రేషన్
# పరిశీలించిన డిఐఈఓ ఎం హృదయరాజు





**మల్దకల్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయ రాజు తనికీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల,అధ్యాపకుల ఫేషియల్ రిజిస్ట్రేషన్ మరియు యూడైస్,హెచ్ ఆర్ ఎం ఎస్ పోర్టల్ లో సిబ్బంది డేటా ను అప్డేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు శాతం ను పెంచే విధంగా కృషి చేసి పాఠ్యంశాలను ఎప్పటికప్పుడు బోధిస్తూ అంతర్గత పరీక్షలు నిర్వహిస్తు ఉత్తీర్ణన శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి నిరంతర హాజరు శాతం మరియు వారికి భవిష్యత్ లక్ష్యాలపైన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జి.కృష్ణ, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి,రాఘవేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్, నీలవేణి, రంగస్వామి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల సంఘం
# రాష్ట్ర కోశాధికారిగా సనాతన బాలస్వామి


TGCPSEU
TELANGANA CONTRIBUTORY PENSION SCHEME EMPLOYEES' UNION
తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం

K. Rama Krishna, State Honorable President
Lingamolla Darshan Goud, State President, Mobile : 9963772007
Nagavally Upender, General Secretary

L.No. 008/CPS/2025    Date: 17-09-2025

Sub:-Office Bearers - TGCPSEU - Appointment of State Committees - State treasurer- Appointment Orders - Issued.

*****

ORDER

In accordance to the provisions of the association, Sri SANATHANA BALASWAMY has been appointing in the post of State treasurer of TGCPSEU for a period of two years i.e from 2025-2027 or till conduct of next elections whichever is earlier.

General Secretary    President

To
The Individual & Concerned Department.



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పాత పెన్షన్ సాధనే అంతిమ లక్ష్యంగా పాత పెన్షన్ సాధన ఉద్యమంలో దశాబ్దం కాలంగా ఎనలేని కృషి చేస్తున్న సనాతన బాలస్వామికి గురువారం తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లింగ మొల్ల దర్శన్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారని సనాతన బాలస్వామి ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం యూనియన్ కోశాధికారిగా చేపట్టిన సనాతన బాలస్వామికి యూనియన్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శోభన్, సాయి జాఫర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్లో ఉన్న రైతుల భూ సమస్యలు
# భూ భారతి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

- పివైల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ ఏఐయుకెఎస్ మండల అధ్యక్షులు తాయప్ప



**దామరగిద్ద సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల రైతుల భూ సమస్యలు పరిష్కరించి భూ భారతి దరఖాస్తు సమస్యల పరిష్కారం కొరకై సిపిఐఎంల్ మాస్ లైన్ పార్టీ అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పివైల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ ఏఐయుకెఎస్ మండల అధ్యక్షులు తాయప్ప మాట్లాడుతూ వివిధ గ్రామాల రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని మండల కార్యాలయం చుట్టూ అధికారుల వెంట నిత్యం ప్రధీక్షణాలు చేస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారం చెయ్యడం లేదన్నారు. భూ భారతి పేరుతో జరిగిన రెవెన్యూ సదస్సులో అనేక దరకస్తూలు చేసుకున్నారు. ఇప్పటికి వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. రైతాంగా సమస్యలు భూభారతి పేరుతో జరిగిన రెవెన్యూ సదస్సులో మీ దృష్టికి వచ్చిన సమస్యలను పరిస్కారం కోరకు కృషి చేయలన్నారు. లేనియడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున అందోళలు చేస్తామని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ అందుబాటులో లేకపోవడం తో ఆర్ఐ రమణకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంల్) మాస్ లైన్ పార్టీ నాయకులు మధు మహేష్ రాజు నరసింహఉసేనప్ప బుగ్గప్ప శ్యామమ్మ తిప్పన్న బాలప్ప రాజు కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పై అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలి
- బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి






**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి ప్రభుత్వమని, అలాంటి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల బాలు పలికే కేటీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో బహిరంగ చర్చకు రావాలని వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి సవాలు విసిరారు. గురువారం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నేటికీ 12 విడతలలో దాదాపు రూ.60,62,79,058 విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, తో పాటు ఎల్. ఓ.సి లను 10,073 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేవలం పేపర్ల పై పనులు చూపించారే తప్ప నిధులు ఎక్కడ మంజూరు చేయాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం 22 నెలల పాలనలో వనపర్తి నియోజకవర్గానికి సుమారు 33860 మంది రైతులకు దాదాపు రూ.253 కోట్లు రుణ మాఫీ చేశామనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యారంగఅభివృద్ధి కోసం రూ.50కోట్లు, రూ.60 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించుకుంటున్నామని వివరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన, స్థానిక ఎన్నికలలో మళ్ళీ ప్రజల ముందుకు వస్తున్నా బీ ఆర్ ఎస్ ను నమ్మవద్దని, వారిని గెలిపిస్తే కాళ్లకు అడ్డుకర్రలు పెడతారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర పాలన, 22 నెలల కాంగ్రెస్ పాలన పై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పటిన గ్రూవ్ వన్ నియామకాలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేసేలా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీలత, మాజీ జిల్లా అధ్యక్షులు పిసిసి సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెద్దమందడి, ఖిల్లా గణపురం, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్ పేట, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు

రోజుల తరబడి గంటల కొద్ది ఎదురుచూపులు



**దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో రైతన్నలు గురువారము యూరియా కోసం నాన్న తంటాలు పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసము ప్రతిరోజు రైతులకు తప్పని తిప్పలు ఎదురవుతున్నాయి. సొసైటీ కేంద్రాల వద్ద రోజుల తరబడి గంటలకొద్దీ ఎదురుచూపులు చూడవలసి వస్తుంది. యూరియా కోసము ఎన్నిసార్లు ధర్నాలు రాస్తారోకోలు చేసినా కూడా యూరియా కొరత మాత్రం ఇంకా తీయడం లేదు. గతంలో ఎన్నడలేని విధంగా ఈసారి యూరియా కొరత చాలా తీవ్రంగా ఉన్నదని టోకన్లో తీసుకున్న కూడా రైతులకు సక్రమంగా యూరియా చేసుకుంటే అందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు చొరవ తీసుకొని యూరియా సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా తరిగొప్పులలో మెగా వైద్య శిబిరం

– మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్



**తరిగొప్పుల సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా తరిగొప్పుల మండల కేంద్రంలో 20-09-2025 శనివారం రోజున రైతు వేదిక నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ముఖ్యంగా కంటి సమస్యలు ఉన్నవాళ్లకు పరీక్ష చేసి కళ్లద్దాలు ఇవ్వబడును, గుండె సంబంధిత వ్యాధులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి బ్లడ్ టెస్ట్, బీపీ, షుగర్ పరీక్షలు చేయబడును. కావున తరిగొప్పుల మండలంలో ఉన్నటువంటి ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుచున్నాము.

## ఆర్టీసీ టూర్ ప్యాకేజీలో దివ్యాంగుల విహార యాత్ర




**నర్సంపేట, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** నర్సంపేట ఆర్టీసీ డిపో టూర్ ప్యాకేజీ లో భాగంగా నర్సంపేట డివిజన్ దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహా స్వామి దర్శనం, వాజేడు బొగత జలపాతం, మేడారం సమ్మక్క, సారాలమ్మ దర్శనం, లక్నవరం చూసి రాత్రి నర్సంపేట కి చేరుకుంటుంది. ఇంత మంచి సదావకాశం కల్పించి, భోజన సౌకర్యం కూడా కల్పించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీకి కృతజ్ఞతలు తెలియజేసారు.

## సబ్సిడీని ఎత్తివేసి కుట్రలో భాగమే యూరియా కొరత

- కౌలు రైతులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్షత
- రైతాంగ సమస్యలపై ఈనెల 25న జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు
- ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** రైతులు ఆరుగాలం కష్టించి పత్తిని పండిస్తే అమ్మే సందర్భంలో సాధ్యం కానీ కండిషన్లు పెట్టి పరిమితులు విధించడం అన్యాయమని రైతు పత్తిని భేశరత్తుగా మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్,రాష్ట్ర గౌరవఅధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్, వల్లెపు ఉపేందర్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియా పై సబ్సిడీ ఎత్తివేసి కుట్రలో భాగంగానే యూరియా కొరత సృష్టించి రైతులకు తీరని నష్టాన్ని చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక వేయకుండా యూరియా నిల్వలు చేపట్టకుండా రైతుల నష్టానికి కారణం అయిందన్నారు. మరోవైపు రైతులు అష్ట కష్టాలు పడి పత్తి పంట పండిస్తే పంట చేతికి వచ్చి అమ్ముకునే దశలో సిసిఐ మరియు ప్రభుత్వం కలిసి ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ అనేక ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. అసలే ప్రకృతి వైపరీత్యాలు యూరియా కొరతలతో దిగుబడి తగ్గి రైతులు అప్పుల ఆందోళనలో ఉంటే ఇలాంటి ఆంక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై 11% సుంకాలను ఎత్తివేసి విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం దేశీయ రైతులను దివాలా తీయించి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 22 లక్షల మంది కౌలు రైతులను గుర్తిస్తామని ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని హామీ ఇచ్చి నేటికీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే కౌలు రైతులను గుర్తించి ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర నాయకులు వి తుకారా నాయక్ ఎండి ఇస్మాయిల్ నాగెల్లి కొమురయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ మారయ్య అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మకు ముందస్తు ఏర్పాట్లు



**రాయపర్తి సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని 40 గ్రామ పంచాయతీలలో ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న పర్వదినం ఎంగిలిపూల బతుకమ్మ(పిత్ర అమావాస్య) కోసం గ్రామ గ్రామాన గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేస్తూ పారిశుధ్యం నిర్వహిస్తూ వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా బాతుకమ్మ ఆడే ప్రదేశాలను శుభ్రం చేస్తున్నారు. దీంతో గ్రామాలలో పండుగ కల కనిపిస్తున్నది. రాయపర్తి మండల కేంద్రంలో స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో పరిసరాలలో గ్రామపంచాయతీ పరిసిద్ధ కార్మికులు చెత్తాచెదారాన్ని తీసివేసి పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నారు అని పంచాయతీ కార్యదర్శి వినోద్ తెలిపారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కారు ఒక రామచంద్రయ్య, పంప్ ఆపరేటర్ సంపత్, రాజు, సమ్మయ్య ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు

పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా





**పరకాల, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పిన మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో బిజెపి గ్రామ అధ్యక్షులు బండి ఉదయ్ కిరణ్, తాళ్ల ప్రదీప్, బూత్ కమిటీ అధ్యక్షులు గురజాల శివరాజు, బొజ్జమ్ శివ, కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షులు చెన్న రాజేందర్ తదితరులు చేరారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. యూరియా దొరకక రైతులు చెప్పులను క్యూ లైన్ లో పెట్టే దుస్థితి వచ్చిందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ఆగిపోయిందని,420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలు కాలేదని ఎద్దేవా చేశారు.వచ్చే స్థానిక సంస్థల పోరులో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలని, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మాజీ వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు సుమాల శ్రీనివాస్, బయ్యా రాజేందర్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

పరకాలలోని గురుకులాలతో పాటు గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





**పరకాల, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం కోసం పట్టుదలతో చదివి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో తరగతి గదులు, కిచెన్, డార్మేట్రి, పరిసరాల ను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థినులను పాఠ్యాంశాలకు సంబంధించి తరగతి గదిలోని బోర్డుపై రాయించారు. విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులచేత పాఠ్యాంశాలను చదివించారు. ఆయా తరగతుల విద్యార్థినులతో మీ జీవిత లక్ష్యం ఏమిటి, ఏం సాధించాలనుకుంటున్నారని అడగగా డాక్టర్, ఇంజినీర్స్ అవుతామని సమాధానమిచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంచుకున్న లక్ష్య సాధనకు మరింత కష్టపడాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామన్నారు. విద్యార్థినుల అభ్యసన, పఠన సామర్థ్యం తక్కువగా ఉందని, అభ్యసన సామర్థ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరకాలలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ ఆంజనేయులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు






**హన్మకొండ 18 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** శ్రీ కాళోజీ కళాక్షేత్రం వరంగల్ లో తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరగా పూర్తి: జిల్లా కలెక్టర్






**నర్సంపేట, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తహసిల్దార్,ఎంపిడిఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్ దుగ్గొండి మండలంలోని తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు,ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి,తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవ దళ్ నియోజకవర్గ అధ్యక్షునిగా తాళ్లపల్లి రాజు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షునిగా హనుమకొండ నగరంలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి రాజును హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ నియమించారు. నియామక పత్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే నారాయణ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. తను రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**పరకాల, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** పరకాల సీనియర్ జర్నలిస్ట్ కానుగంటి కర్ణాకర్ మనవడు “కనుగంటి అర్జున్” మొదటి జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, పరకాల పట్టణ బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వీర్ల పాప, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అంబిర ఉమ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్

– భాజపా జిల్లా కార్యదర్శి దుంపల సంపత్



**పాలకుర్తి, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం భాజపా మండల శాఖ అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ మీది ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి మారుమూల పల్లెటూరు సైతం ఆహ్లాదకరంగా తయారైందని గ్రామాలలో మరుగు దొడ్లు లేక ప్రజలు బహిర్భూమి పోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారని బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించడమే లక్ష్యంగా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా గ్రామపంచాయతీలకు నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేవిధంగా గాంధీజీ కలలు కన్నా స్వచ్ఛ భారతదేశము తయారు చేయడానికి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని, మండలం లోని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయడానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్,మచ్చ సునీల్,తండ వినయ్, శ్రీనివాస్, కుమార స్వామి తదితరుల పాల్గొన్నారు.

## ఆత్మీయ పరామర్శతో భరోసా ఇచ్చిన గంగం నర్సింహా రెడ్డి



**నర్మెట్ట, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** నర్మేట మండలంలోని అమ్మాపురం గ్రామంలో గుంటిపల్లి అంజయ్య గారి తమ్ముడు శ్రీనివాస్, వారి తల్లి గుంటి ఆగమ్మ, అలాగే పండ్ల పెద్ద నర్సయ్య గారు ఇటీవల మరణించిన విషయం తెలిసిన వెంటనే, గంగం నర్సింహా రెడ్డి గారు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ “ఇలాంటి కష్టకాలంలో నేను మాత్రమే కాదు, కాంగ్రెస్ కుటుంబం అంతా మీతోనే ఉంది. మీ బాధను పంచుకోవడం మనందరి బాధ్యత” అని ఆత్మీయంగా భరోసా కల్పించారు. ఆయన పరామర్శతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నర్మేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు పండ్ల బలనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బైరగోని సురేందర్, మాజీ ఉపాసర్పంచ్ బైరగోని లక్ష్మియ్య, గంగం సుధాకర్ రెడ్డి, గంగం ప్రభాకర్ రెడ్డి, బైరగోని స్వామి, మేడుదుల చంద్రయ్య, చంద్రారెడ్డి, భూపాల్ రెడ్డి, గొపాల్ రెడ్డి, బైరగోని పరుశరామ్, గంగం రాజిరెడ్డి, ఇర్రి చంద్రరెడ్డి, మామిండ్లా బలనర్సు, చెక్కిళ్ల సిద్దయ్య, రాజు, ఉప్పలయ్య, భూమయ్య, రాజు వెంకట్ నర్సయ్య, నీలం యాదగిరి, బైరు బిక్షపతి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ అందజేసిన జాగృతి విద్య సంస్థ ల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

**భువనగిరి,సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** భువనగిరి పట్టణ జాగృతి డిగ్రీ కళాశాల బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ముత్తు రాజు ప్రశాంత్,మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ క్రీడలలో భాగంగా జాగృతి



కళాశాల తరపున పాల్గొని యూనివర్సిటీ కబడ్డి జట్టుకు,ఎంపిక కావడం జరిగింది.ఈ కబడ్డీ జట్టు మరొక యూని వర్సిటీ తో కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొనబోతుందని ఈ సందర్భంగా జాగృతి విద్యా సంస్థల చైర్మన్ డా,బొజ్జ సూర్య నారాయణ రెడ్డి విద్యార్థి ని గోల్డ్ మెడల్ మరియు శాలువాతో సన్మానించి, అభినందించారు.మరియు రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబర చాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.మణిపాల్ రెడ్డి అడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్,కెమిస్ట్రీ హెచ్ ఓ డి ఎల్మా రెడ్డి,కామర్స్ హెచ్ ఓ డి వెంకట్ రమణ,కళాశాల ఎన్,ఎస్,ఎస్,మరియుస్పోర్ట్స్ ఇంచార్జ్ పి.వెంకటేష్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంజీయూ టీపీడీఎంఏ అధ్యక్షులుగా తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నూతన అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ లో బుధవారం జరిగిన సమావేశంలో సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.సంఘ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.సత్యం గౌడ్, కోశాధికారిగా సుదినమోని హనుమంతు యాదవ్, ఉపాధ్యక్షులుగా మెండు వెంకటరెడ్డి, సుభాష్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.శంకర్, కమిటీ సభ్యులుగా నాగేందర్ రెడ్డి, సైదారావు, భాస్కరరావు, సుభాష్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి తమను ఆదుకోవాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందకపోవటం వల్ల విద్యార్థులతో పాటు యాజమాన్యాలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేట్ కళాశాలల యాజమాన్యంతో జరిపిన చర్చలలో పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామని చెప్పారు.



## పర్యావరణ రక్షణకు తోడ్పడుతున్న మేదరులు

### ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వెదురు వస్తువులు వినియోగించాలి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్18,( ప్రజాజ్యోతి ):** వెదురు వస్తువులు తయారు చేస్తూ పర్యావరణ రక్షణకు మేదరులు కృషి





చేస్తున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో ఏర్పాటుచేసిన వెదురు వస్తువుల ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ మేదరి కులవృత్తి అనేది ఒక సామాజిక బాధ్యత లాంటిదని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యత గా పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా వెదురు వస్తువులను వాడాలని కోరారు. దీనివలన పర్యావరణ రక్షణ తోపాటు బలహీన వర్గాలైన మేదరి కులస్తులకు ఆర్థిక సహకారం అందించినట్లు అవుతుందన్నారు. ఎగ్జిబిషన్లో వస్తువులను పరిశీలించారు. అబ్బురపరిచి వస్తువును తయారుచేసిన మేదరుల నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను మేదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, గోదాల జానకిరామ్ రెడ్డి, మేదర్ల సంఘం నాయకులు శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మా రాజువయ్యా.. బిఎల్ ఆర్

- కుమారుడి రిసెప్షన్ కోసం ఉంచిన 2 కోట్లు సి ఎం రేవంత్ కు అందజేసిన ఎమ్మెల్యే
- రైతు సంక్షేమం కోసం ఖర్చు చేయాలని వినతి
- లక్ష మంది రైతులకు ఉచితంగా యూరియా అందజేయాలంటూ వేడుకోలు
- బిఎల్ఆర్ కుటుంబాన్ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి ):** పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే తట్టుకోలేని గుణం ఆయనది... సామాజిక సేవ కోసమే తన జీవితం అన్నట్లుగా బ్రతుకుతున్న నైజం ఆయనది...తన కుమారుడి పెళ్లి రిసెప్షన్ ఆడంబరంగా చేసి సాక్షాత్తు ముఖ్యమంత్రిని అతిథిగా



ఆహ్వానించాల నుకున్నాడు...కానీ యూరియా కోసం రైతు పడుతున్న అష్ట కష్టాలను చూసి చలించిపోయి... రిసెప్షన్ కోసం దాచిన రెండు కోట్ల రూపాయలను రైతు సంక్షేమానికి వినియోగించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసి... దాతృత్వానికి మారుపేరు తమ కుటుంబం అని నిరూపించాడు, ముఖ్యమంత్రి చేత శభాష్ అని అభినందనలు అందుకున్నాడు ఆయనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). సామాజిక సేవతో మిర్యాలగూడ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న బత్తుల లక్ష్మారెడ్డి ప్రజలకు మరింత సేవ చేసేందుకు రాజకీయ రంగంలో అడుగుపెట్టి మిర్యాలగూడ చరిత్రలోనే కనివిని ఎరుగని మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందాడు. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరితపిస్తూ ప్రభుత్వం అందించే పథకాలతో పాటు వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించి తన సామాజిక సేవనుకొనసాగిస్తున్నాడు. ఇటీవల తన పెద్ద కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిపించగా, రిసెప్షన్ పెద్ద ఎత్తున జరిపేందుకు సంకల్పించాడు. కానీ తండ్రి సేవా గుణాన్ని పునికి పుచ్చుకున్న సాయి ప్రసన్న, నూతన వధువు వెన్నెల దంపతులు నియోజకవర్గం లో యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాన్ని చూసి చలించిపోయి తమ వేడుకను రద్దు చేసుకున్నారు. వేడుకల కోసం ఖర్చు చేయదలచిన రెండు కోట్ల రూపాయలను నియోజకవర్గ రైతు సంక్షేమం కోసం వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. వారి అభ్యుదయ నిర్ణయాన్ని కుటుంబ సభ్యులంతా ఆమోదించడంతో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరుకొని రైతు సంక్షేమం కోసంవినియోగించాలంటూ రెండు కోట్ల రూపాయల చెక్కును సీఎంకు అందజేశారు. నియోజకవర్గం లోని లక్ష మంది రైతులకు ఉచితంగా యూరియా బస్తా అందజేయాలని, మిగిలినవి రైతు సంక్షేమం కోసం వినియోగించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యుల ఔదార్యానికిమురిసిపోయిన ముఖ్యమంత్రి రైతు సంక్షేమం పరమావధిగా భావించి వారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. బి ఎల్ ఆర్ కుటుంబం తీసుకున్న మంచి ఆలోచన స్ఫూర్తితో మరికొందరు ప్రజా సంక్షేమం కోసం ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి బత్తుల మాధవి, రెండో కుమారుడు సాయి ఈశ్వర్ రెడ్డి లు ఉన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల బతుకమ్మ పాటల పుస్తక ఆవిష్కరణ

### శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల ముద్రణ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్దపండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై శ్రీ వాసవి సేవాసమితి జిల్లా గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా,సభ్యులతో కలిసి నూతనము గా తయారు చేయించిన బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరముల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అనే స్వచ్ఛంద సంస్థ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొట్ట మొదటగా నూతనముగా ఏర్పాటు చేసి మొట్ట మొదటి కార్యక్రమం గా ఆధ్యాత్మిక సేవా కార్య క్రమం తీసుకొని భక్తుల సహకారంతో 1000 పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.శ్రీ వాసవి సేవాసమితి ద్వారా మున్ముందు ఎన్నో సామాజిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నేటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంతో నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు.సమాజ సేవ లో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు.బతుకమ్మ పుస్తకాలు కావలసిన వారు శ్రీ వాసవి సేవాసమితి సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ పుస్తక రూప కల్పనకు సహరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన బచ్చు పురుషోత్తం అభినందనలు తెలిపారు . బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా అందరి సభ్యుల సహకారంతో మంచి ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరి ఇంటిలో బతుకమ్మ పాటలు ఉండాలి అని మొదటగా ఈ కార్యక్రమం ఎంచుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు మిరియాల సుధాకర్, గజ్జల రవీందర్, రాచకొండ శ్రీనివాస్, కొండ అనిల్ కుమార్, మహంకాళి ప్రణీత్, సోమ ప్రవీణ్ కుమార్, వీరవెల్లి విజయ్, సోమ సుమన్, ఈగ విజయలక్ష్మి, దేవరశెట్టి ఉమారాణి, చల్లా భారతి, నీలా ఉమారాణి, వీరవెల్లి ఉమ, బజ్జూరు శ్రీనివాస్, గుండా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మూడవ మహా సభ

### ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఉచితంగా అందించాలి

### కల్లు గీత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

**గుండాల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో కల్లుగీత కార్మిక సంఘం మూడవ మహాసభ సూదగాని రామచంద్రయ్య అధ్యక్షత కల్లు గీత కార్మిక సంఘం పతాకావిష్కరణ చేశారు కల్లు గీత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాములు మాట్లాడుతూ





చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లు గీత వృత్తి అని ఈ వృత్తిలో ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని ప్రభుత్వాలు మారుతున్న వృత్తిని ఆధునికరించడంలో మాత్రం తగిన శ్రద్ధ చూపడం లేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వృత్తిని ఆధునికరించే ప్రయత్నం చేయాలని వృత్తిలో ప్రమాద నివారణకు ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను జిల్లాలోని గీత కార్మికులందరికీ అందించాలని కోరారు జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గీత కార్మికులకు ఇస్తామన్న 4000 రూపాయల పెన్షన్ను అందించాలని. ప్రతి కార్మికుడికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయిస్తూ నీటి వసతి కల్పించాలని. గీత వృత్తిలో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి అని అన్నారు వృత్తి సంక్షేమానికి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని. వృత్తిలో ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే ఎక్స్ గ్రేషియా ను 10 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూపటి వెంకటేష్ గౌడ్ మండల కార్యదర్శి బత్తిని బిక్షం గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్ సంఘం సీనియర్ నాయకులు ముత్యం యాదగిరి గౌడ్ బుశి గంపల పరుశరాములు గౌడ్ దంతూరి మల్లయ్య గౌడ్ వీరసారపు బిక్షపతి పోనగాని అంజయ్య ఖమ్మంపాటి లింగయ్య ఏలకట్టి సోమయ్య లగ్గాని పెద్ద లింగయ్య కారుపోతుల ఐలయ్య బూడిద దుర్గాప్రసాద్ బీసు అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అధిరోదించాలి

- విద్యతోనే వారి తల్లిదండ్రుల ఆశయాలను చేరుకుంటారు
- బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- చదువు ద్వారానే మీ లక్ష్యాలు సాధ్యం అవుతాయి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన






**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందిస్తుందని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గురువారం అన్నారు,నల్గొండ జిల్లా,పెద్దవూర మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల స్టోర్ రూమ్ ను వంటగదిని,పరిసరాలను పరిశీలించారు అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు విద్యార్థినులు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని,తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగా విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారని,చదువుతోనే అన్ని సాధ్య మవుతాయని అన్నారు.ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని,ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,ఇంగ్లీష్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని అన్నారు.ఆరోగ్యానికి పౌష్టికాహారం తీసుకోవాలని,తప్పనిసరిగా గుడ్లు తినాలని అన్నారు.మినీ గురుకులానికి అప్రోచ్ రోడ్డు కావాలని కోరగా మంజూరు చేశారు. అంతేకాక విద్యార్థులకు ఆట వస్తువులను మంజూరు చేశారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ పెద్దవూర ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టినగృహ నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు,శనివారం నాటికి పి ఎం ఆవాస్ యోజన కింద 30% గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న భోజనము,విద్య,తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.బాగా చదవడం ద్వారా ఇంటర్మీడియట్ తర్వాత నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించ వచ్చని,అలాగే స్పెషలైజేషన్ కోర్సులలో మంచి మార్కులు సాధిస్తే ఆ సబ్జెక్టులో సైతం బాగా రాణించవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైబ్రరీని పరిశీలించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,పెద్దవూర తహసిల్దార్ శాంతి లాల్,ఎంపీడీవో ఉమాదేవి,ఎంఈఓ రాము, ఆర్ఐ శ్రీనివాస రెడ్డి,పాఠశాలల ప్రిన్సిపాల్స్ , పంచాయతీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుల జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి ):** నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఆర్యవైశ్య మండల యువజన అధ్యక్షులు ఇడుపుల సంపత్ జన్మదిన వేడుకలు



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం కేక్ కట్ చేసి వారిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, జాల సైదులు మంజుల, బోడ శంకర్, జిల్లా చిన్న, పాల్గొన్నారు.

## మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డోంగ్లీ శ్రీనివాస్ నియామకం





**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి )** మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డోంగ్లీ శ్రీనివాస్ ని నియమిస్తూ నియామక పత్రాన్ని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ అందజేశారు. అనంతరం డొంగ్లి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కె టి ఆర్ కు, మరియు సత్యవతి రాథోడ్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ ,మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత శివకుమార్ పటేల్ , మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ పటేల్ , మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ , మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి పటేల్ ,మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామల లవ కుమార్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి పటేల్ పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్‌లో ఈనెల 19న విడిసి సభ్యుల ఇండ్ల ముట్టడికి భారీగా గౌడ సోదరులు తరలి రావాలి

– జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18. (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లాలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో విడిసి సభ్యుల ఆగడాలను అడ్డుకోవడానికి విడీసీ సభ్యుల ఇండ్ల ముట్టడికి జై గౌడ ఉద్యమం జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. విడిసి ఆగడాల వల్ల గౌడ బిడ్డలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. కామారెడ్డి లోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తాళ్ల రాంపూర్ గ్రామంలో విడిసి సభ్యులు గౌడ బిడ్డలను ఒక రూములో వేసి బంధించడం దారుణం అన్నారు. విడిసి ఆగడాలపై తిరుగుబాటు యుద్ధం మొదలైంది అన్నారు. దీనిలో భాగంగా జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో తాళ్ల రాంపూర్ విడిసి సభ్యుల ముట్టడికి శుక్రవారం భారీ సంఖ్యలో గౌడ బిడ్డలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలో పాల్గొన్న నాయకులు



**సదాశివనగర్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం బ్రహ్మాజీ వాడి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త దాకూరి భూమ్ రావు అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర మలివిడత ఉద్యమకారుడు భూమ్ రావు మృతి చెందడం గ్రామంలో విషాదం నెలకొంది. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్య క్షత్రియ గౌరవాధ్యక్షుడు తానాజీ రావు, ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ మలి విడత ఉద్యమకారుడు పడిగెల రాజేశ్వరరావు,బిఆర్ఎస్ గాంధారి మండల అధ్యక్షుడు శివాజీ రావు పాల్గొని మృతదేహంపై పూలదండ వేసి నివాళులర్పించారు. నాయకులు అనిల్ రావు, మాజీ సర్పంచ్ లు రాజేశ్వరరావు, రాజయ్య,రమేష్ రావు, కాంతారావు, గ్రామస్తులు పాల్గొన్నారు

## అంగన్వాడి ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ తరగతులు






**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి).** మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఐసిడిఎస్ బీంగల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషన్ బి, పడాయి బి అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కమ్మర్ పల్లి రైతు వేదిక లో నిర్వహించారు. గురువారంతో శిక్షణ తరగతులు ముగిసాయి. ఈ కార్యక్రమాలను సిడిపిఓ స్వర్ణ లత విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోషణ్ మాసం కార్యక్రమాలను ప్రారంభంచేసిన వీడియోని , అంగన్వాడి ఉపాధ్యాయులకు, చూపించడం జరిగింది. . ఇలాంటి శిక్షణ పొందడం తమకెంతో ఆనందం ఇచ్చిందని, అంగన్వాడి కేంద్రంకి వచ్చే చిన్నారి బాల బాలికలకు, మహిళ గర్భిణులకు బాధితులకు, ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని శిక్షణ ఎంతో నేర్పించారనిఅంగన్వాడి ఉపాధ్యాయులు తెలిపారు. ఇలాంటి శిక్షణ తరగతులు భవిష్యత్తులో అంగన్వాడి కేంద్ర ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడతాయని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు అంగన్వాడీ టీచర్లు తెలిపారు ఈ కార్యక్రమం లో ఏ సీడీపీఓ జ్ఞానేశ్వరి, సూపర్ వైజారు లు గంగ హంస, మంజుల, సరస్వతి, నాయకురాలు దేవా గంగు, మంజుల, యమున లు పాల్గొన్నారు

## మెరుపుదాడులు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎక్సయిజ్ శాఖ

– 8.5 లీటర్ల గుడుంబ స్వాధీనం



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 18** ఇందల్వాయి మండల కేంద్రంలోని నిజామాబాద్ టాస్క్ ఫోర్స్,భీంగల్ ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ గుడుంబా స్థావరాలపైనా మెరుపు దాడులు చేశారు. ఇందల్వాయి మండలం లోని మేగ్య నాయక్ తండా, గండి తండా, త్రియంబకపేట, దేవుని తండాలోని గుడుంబా తయారీ స్థలాలపై దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశారు. లంబాని పల్యా రవి, త్రియంబక్‌పేట్ తండా లకావత్ లాలియా, బాదావత్ రమేష్,మేగ్యా నాయక్ తండా లలో 8.5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారన్నారు, అనంతరం తాశీల్దాదు ముందు అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురిని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడమైనది.

## వరద బాధిత రైతులకు పొలాలలో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తిచేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18. (ప్రజాజ్యోతి)** గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం బురిగిద్ద గ్రామంలో ఇటీవల సంభవించిన అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ఇసుక మేట వేసిన రైతు సభావత్ లక్ష్మి వారి పొలంలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఇసుకమేటల తొలగింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతుతో మాట్లాడి అధైర్య పడవద్దని మీ పొలంలో ఇసుక మేటల తొలగింపునకు ఈజీఎస్ ద్వారా ఉపాధి హామీ కూలీలకు 1 లక్ష 21 వేల రూపాయల కూలీ డబ్బులను చెల్లించి ఈ పొలంలో ఉన్న 1200 క్యూబిక్ మీటర్ల ఇసుకను పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. అధిక వర్షాలతో సంభవించిన వరదల వలన పంట పొలాల్లో వేసిన ఇసుక మేటల వలన నష్టపోయిన బాధిత రైతులకు అత్యధికంగా లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లింగంపేట మండలంలోని 41 గ్రామాలలో సుమారు 287 ఎకరాలలో ఇసుక మేట వేయడం జరిగిందని వెంటనే ఎంత ఇసుక మేట వేసిందో కొలిచి పూర్తిస్థాయిలో ఇసుకను తొలగించి మళ్లీ పంటలు వేసుకునేలా పొలాలను సిద్ధం చేయాలని, తొలగించిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మరియు ఇతర ప్రభుత్వ నిర్మాణాలకు ఉపయోగించాలని ఎంపీడీవో నరేష్ ను ఆదేశించారు. ఇసుక మేటల తలగింపు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిఆర్డిఓ సురేందర్ కు సూచించారు. మళ్లీ ఇలాంటి భారీ వర్షాలు కురిస్తే పొలాలలో ఇసుక మేటలు వేయకుండా చేపట్టవలసిన పనులను పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు. పంట నష్టం వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ సిఇ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి అధిక వర్షాలతో తెగిపోయిన ఊరకుంట చెరువు, సోమ్లా నాయక్ చెరువు, కొండెంగల చెరువు, మల్లారం పెద్ద చెరువులతో పాటు జిల్లా వ్యాప్తంగా దెబ్బ తిన్న అన్ని చెరువుల మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల మండల మరియు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి: ఏఎస్పి చైతన్య రెడ్డి





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18. (ప్రజాజ్యోతి)** విద్యార్థులు ఆటలతోపాటు క్రీడల్లో రాణించాలని కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి అన్నారు. గురువారం దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలోని నిర్వహించిన దోమకొండ కోట గ్రామ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించినటువంటి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలా క్రీడాకారులకు గడికోట నందు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆటల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్ర. జాతీయస్థాయిలో రాణించి విద్యార్థులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. చదువులు భవిష్యత్తును నిర్ణయిస్తాయని, క్రీడలు ఆటలతో పాటు మానసిక ఉల్లాసం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజు , సిఐ సంపత్ , దోమకొండ మండల అధికారి ప్రవీణ్ కుమార్.మాజీ జెడ్పిటిసి తీగలు తిరుమల , వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్పీ చైతన్య రెడ్డి స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో విద్యార్థులను చైతన్య పరుస్తూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి అన్నారు. జీవితంలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయి, శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు, ఒత్తిడిని తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలు క్రీడల వల్ల ఉన్నాయని తెలియజేశారు. క్రీడాకారులకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బాబ్జి మాట్లాడుతూ. మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో క్రీడలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు ఎన్ గణేష్ యాదవ్, కళ్యాణపు కనక శీను హరీష్ రామకృష్ణ వినయ్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**సదాశివనగర్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్లో గల శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ లో విద్యార్థినిలు పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని తరగతుల విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులలో పాల్గొని ఆటపాటలతో అలరించారు. రకరకాల పూలను పేర్చి బతుకమ్మను అందంగా తయారు చేసి సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, పి ఈ టి రాంసింగ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ్ బి పడాయి శిక్షణ తరగతులు ముగింపు







**సదాశివనగర్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి రైతువేదికలో ఐసిడిఎస్ కామారెడ్డి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కొనసాగిన పోషణ్ బి పడాయి బి శిక్షణ తరగతులు ముగిసాయి. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు ఆదర్ శిలా, నవ చేతన, అంశాల విద్య, రెండవ రోజు అంగన్వాడీల్లో ప్రాథమిక విద్య సామ్ సామ్ పిల్లల నిర్వహణ, పిల్లల్లో పెరుగుదల, పర్యవేక్షణ మూడవరోజు దివ్యాంగుల పిల్లలకు ప్రోటోకాల్, వైకల్యాలను ముందుగా గుర్తించడం, దివ్యాంగులకు ఇవ్వాల్సిన సలహాలు సూచనలు వంటి అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్లకు ఆన్లైన్లో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్. పద్మ, వనజ, కె. పద్మావతి, జ్యోతి, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రసాద్, అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్‌కు ఉండవలసిన అర్హతలు ఉన్నాయా ?

- ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలి
- సెట్ బ్యాక్, ఫైర్, నో అబ్జెక్షన్ సర్టిపై రోడ్ సేఫ్టీ ఇంకా!
- ఆర్మూర్ లో అనేకమైన అనుమతి లేని నిర్మాణాలు
- తక్షణమే అపార్ట్మెంట్ పై చర్యలు తీసుకోకుంటే కోర్టుకే!
- సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్



**ఆర్మూర్, సెప్టెంబర్ 18( ప్రజాజ్యోతి)** ఆర్మూర్,అనుమతి లేని అపార్ట్మెంట్ నిర్మాణంతో ప్రాణాలను కాపాడండి ఫైర్ సెఫ్టీ కూడా లేని అపార్ట్ మెంట్ పై చర్యలు తీసుకోవాలి ఎదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరో అధికారులు తెలియచేయాలి అపార్ట్మెంట్ లో కొనుగోలు చేసిన వారు మీ బిడ్డల భవిష్యత్తు కోసం ఆలోచించండి అధికారులు చేతులు కలక ఆకులు పట్టుకున్నటు చేయకుండా తక్షణం అపార్ట్ మెంట్ నిర్మాణం నిలిపివేయాలిప్రాణాలతో చెలగాట మాడే బిల్డర్ పై పోలీస్ లు కూడా దృష్టి సారించాలి పెర్కిట్ లోని పాత నిమ్మల గార్డెన్ ఎదురుగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ పూర్తిగా అక్రమ కట్టడమని అపార్ట్మెంట్ నిర్మాణానికి ఉండాల్సిన ఎలాంటి సౌకర్యాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు శ్రీలక్ష్మి నర్సింహ ఇన్ఫ్రా వారు. ఎలాంటి డివియేషన్ లేకుండా సెట్ బ్యాక్ లేకుండా నిర్మించారు. ఎదైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్ కూడా తిరిగె అవకాశం లేదు అలాంటి అపార్ట్ మెంట్ లో నివసించేవారుకి వారి పిల్లలకు కూడా ప్రమాదం పొంచి ఉందని రోడ్ మీద కు వచ్చి ఉన్న కట్టడం చూస్తే తెలుస్తుంది ఫైర్ అధికారులు తక్షణం అపార్ట్మెంట్ ను సీజ్ చేయాలని విన్నవిస్తున్నాం ప్రమాదం జరగక ముందే అధికారులు తక్షణమే స్పందించి వెంటనే అపార్ట్ మెంట్ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అధికారులు చర్యలు తీసుకోవాలి అని ఉన్న అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్లు అ అపార్ట్ మెంట్ నిర్మించే రియల్ ఎస్టేట్ వ్యాపారుల ను కాపాడుతున్నయి హైకోర్టు అత్యున్నత ధర్మాసనం సుమోట గా స్వీకరించాలని అపార్ట్ మెంట్ ఫోటో లు ప్రమాదం జరిగే తీరు ను న్యాయస్థానం దృష్టికి తీసుకు వెళ్లి విచారణ కు పిటిషన్ దాఖలు చేస్తాం అని పూజ నరేందర్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మీడియా దృష్టికి తీసుకొచ్చారు.



# సేవా భావాన్ని ప్రతిఒక్కరు కలిగి ఉండాలి



**నంగునూర్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** సేవ చేయడంలో ఉన్న తృప్తి మరి దేనితో దొరకదని నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి అన్నారు మండల పరిధిలోని నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందికంటి ఈ వైద్య శిబిరం కంటి వైద్య నిపుణులు బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడంలో ఉన్న తృప్తి మరి దేనిలో దొరకదని మానవులకు సేవ చేస్తే మాధవునికి సేవ చేస్తున్నట్లు అని అన్నారు ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు కంటి ఆపరేషన్ అవసరమైన ఆధ్యా కంటి ఆసుపత్రి తీసుకెళ్లి చికిత్స చేయించడం జరుగుతుందన్న నిరుపేదలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు ఆద్య కంటి ఆసుపత్రి సేవలను ఎల్లప్పుడూ వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి సిబ్బంది తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అనుముల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమే దేశ సంక్షేమం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )18 సెప్టెంబర్ :** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పాపన్నపేట మండల కేంద్రంలోని పిహెచ్సి లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి,వైద్య సౌకర్యాలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని అన్నారు. మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉ ంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబంసంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం తో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యం గా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉ ంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు. మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికల

# సంఘాల ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశాలు





**సిద్దిపేట, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి) :** జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల తరహాలోనే పద్నాలుగు నుండి పద్దెనిమిది సంవత్సరాల మధ్య ంవయసు గల కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామీణాభివృద్ధి, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, లేబర్, ఇండస్ట్రీస్, మెడికల్ ,హెల్త్, శిశు సంక్షేమ తదితర శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కిషోర బాలికల సంఘాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సంఘాల ద్వారా బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషకాహార లోపం, వేధింపులు వంటి సమస్యలను ఎదుర్కోవచ్చని ఆమె తెలిపారు. ప్రతి బాలికకు సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత. ఈ సంఘాలు బాలికల భద్రత, ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ హైమావతి అన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సమస్యల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా సెర్ప్ ఏ పీఎం లు, సీసీ లు, వి ఓ ఏ లు ఈ సంఘాల ఏర్పాటులో చురుకుగా పనిచేయాలని, అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, అదనపు డిఆర్డిఓ సుదీర్, డీఎం హెచ్ ఓ , జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి.రేణుక, సెర్ప్ డిపిఎం లు వాసుదేవ్, విద్యాసాగర్, డాకయ్య, రాకేశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలి

– పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలి – జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్





**మెదక్( ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 18 :** వార్షిక తనిఖీలలో భాగంగా నిజంపేట్ పోలీస్ స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, నిజంపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న / కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ.కు సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉ ండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్స్గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1%-%5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన %జజుచీ-%2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, %యా-జుహ్రా, ఎ=మీ%, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈ ఐఆర్ , సైబర్ క్రైమ్ టూల్స్, సీడీఆర్, సీఈ ఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో వినియోగించా లని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ %-% విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించ బడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉ న్నా నేరుగా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ , రామాయంపే ట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్పీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక

– లచ్చపేట తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు
– రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలి
– ప్రిన్సిపాల్ ఎస్ బుచ్చిబాబు హర్షం వ్యక్తం



**దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులు బుధవారం సిద్దిపేట టిటిసి భవన్ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలలో నాలుగు విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందని లచ్చపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. బుచ్చిబాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున వారు మాట్లాడుతూ... మొత్తం 12 విభాగాలలో జరిగిన ఈ పోటీలలో థియేటర్ ఆర్ట్ విభాగం- డ్రామాలో పదవ తరగతి విద్యార్థులు నాజియా గ్రూప్ ప్రథమ స్థానం, 3%ఎ% ఆర్ట్ వ్యక్తిగత విభాగం లో పదవ తరగతి ఐశ్వర్య ప్రథమ స్థానం, త్రీడీ ఆర్ట్ సమూహ విభాగం లో పదవ తరగతి విద్యార్థిని సృజన స్థానం, 2%ఎ% ఆర్ట్ విభాగం- డ్రాయింగ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి క్రాంతి కుమార్ ద్వితీయ స్థానం పొందినట్లు కార్యక్రమ నిర్వాహకులు రమేష్ ప్రకటించరని అన్నారు. పాఠశాల నుండి పాల్గొన్న ఆరు విభాగాలలో నాలుగు విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్న విద్యార్థులను మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ గారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ నరసవ్వ గారు, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ బుచ్చిబాబు మరియు ఉ పాధ్యాయ బృందం మరియు సిఆర్పి టి నవీన్ లు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి లచ్చపేట్ మోడల్ స్కూల్ కు పేరు తేవాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ

# ఉయ్యాలో 6 గ్యారంటీలు అమలు కాకపాయె

– ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపిన ముఖరా కే మహిళలు



**జహీరాబాద్, సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో 6 గ్యారంటీలు అమలు కాకపాయె ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపిన మహిళలు, 6 గ్యారంటీలా ప్లకార్డులు పెట్టి బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. (1) బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు 2500 రూపాయలు ఉయ్యాలో, (2)బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఆడపిల్లలకు స్కూటీలు ఉయ్యాలో (3) బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో 4000 పింఛన్ ఉ య్యాలో, (4)బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఆడబిడ్డ పెండ్లికి తులం బంగారం ఉయ్యాలో, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఆరు గ్యారంటీలు ఉయ్యాలో అంటూ ప్లకార్డులు పెట్టి బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపిన మహిళలు, సర్పంచ్ గాడ్గే మీనాక్షి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 22 నెలలు అవుతున్న ఇంకా మహిళ లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తలేరని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి ఇంకా అమలు చేస్తలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని, తెలంగాణ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మహిళలను మోసం చేసింది అని,ప్రతి వర్గాని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో వచ్చి అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, కోటి మహిళలకు కోటిశ్వరులు చేసుడు దేవుడెరుగు కానీ ప్రతి మహిళకు నెలకు 2500,పెండ్లి ఐన ఆడ బిడ్డకు తులం బంగారం, పింఛన్ 4000, డిగ్రీ చేసిన ఆడ పిల్లకు స్కూటీలు వెంటనే ఇవ్వాలని సర్పంచ్ గాడ్గే మీనాక్షి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల కోసం హెల్త్ క్యాంప్






**సిద్దిపేట, సెప్టెంబర్ 18, (ప్రజజ్యోతి):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కమిషనర్ అశ్రిత్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను గుర్తించి, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇటువంటి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు, బీపీ చెకప్‌తో పాటు నలభై మూడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,రిపోర్టులు వచ్చిన అనంతరం అవసరమైన వారిని చికిత్సకు పంపించారు. పనిలో గాయాలు కావడం వల్ల ఇన్ఫెక్షన్ రాకుండా పారిశుద్ధ్య కార్మికులకు టిటి ఇంజెక్షన్లు వేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగం పెంచాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆధ్వర్యంలో ఏంపిడిఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కింగ్ పూర్తైన లబ్ధిదారుల బేస్‌మెంట్ పనులు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. ఇంజనీర్ అధికారులు పనులు జరుగుతున్న దశల వారీగా తనిఖీలు చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా మార్కింగ్ చేసుకున్న కానీ ఇల్లు నిర్మాణానికి ముందుకు రాని లబ్ధిదారుల వద్ద నుండి లిఖితపూర్వక అంగీకారం తీసుకోవాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న %లా%1 అప్లికేషన్లు యాప్‌లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రతిరోజు అప్లోడ్ అయ్యేలా ఏంపిడిఓలు పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ప్రతి రోజు గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శుల పనితీరును మానిటర్ చేయాలని పేర్కొన్నారు. అలాగే మండలాల్లో ఇసుక కొరత లేకుండా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని ఇంజనీర్ అధికారులను, పట్టణాల్లో ఇళ్ల పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడానికి సిద్ధం చేయాలని కూడా తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ %ఉ% హౌసింగ్ పిడి జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ

# మల విసర్జన మానుకోవాలి

– మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**సిద్దిపేట, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి):** పట్టణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఇళ్లలోని టాయిలెట్లు కూడా తరచూ శుభ్రం చేసుకోవాలని, బహిరంగ మలవిసర్జన మానుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. సిద్దిపేట పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా - 2025 కార్యక్రమము లో భాగంగా ముస్తాబాద్ చౌరస్తా వద్ద పబ్లిక్ టాయిలెట్లను కమిషనర్ అశ్రిత్ కుమార్, మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. ఇందిరానగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛతోత్సవ ప్రతిజ్ఞ చేయించి, పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. హై లెవల్ వాటర్ ట్యాంక్ అర్బన్ పార్క్ వద్ద పిచ్చి మొక్కలు తొలగించి కొత్త మొక్కలు నాటారు. బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో భాగంగా ఎర్ర చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. స్వచ్ఛత మన బాధ్యత, పరిశుభ్రత ఒక అలవాటని కమిషనర్ సందేశం ఇచ్చారు.

## మూసాపేట్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు ఆర్ఘ్యం పోస్తుందే టౌన్ ప్లానింగ్ అధికారులు

- అక్రమ సంపాదనై ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు
- లక్షలు కొట్టు...అదనపు అంతస్తులు కట్టు.... అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసుకో
- ఫిర్యాదులు అందుతున్న అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం
- తూతూ మంత్రంగా నోటీసులు...చర్యలు మాత్రం శూన్యం
- అవినీతి అధికారులను...అక్రమ నిర్మాణదారులను ఆపేది ఎవరు...? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** మూసాపేట్ సర్కిల్ పరిధిలోని డివిజన్‌లలో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బంది చేతులు తడుపుతూ నిర్మాణదారులు అనుమతిని మించిన అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా చేపడుతున్నా అధికారులు స్పందించకపోవడంతో కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధికి తూట్లు పడుతున్నాయి. ఒకరిని మించి మరొకరు భారీ నుంచి అతి భారీ నిర్మాణాలు చేపడుతూ జిహెచ్‌ఎంసి నిధులకు గండి కొడుతున్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం మూసాపేట్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడడం లేవు. మూసాపేట్ సర్కిల్ కెపిహెచ్బి డివిజన్ నైన్త్ పేస్ ఎంఐజి 2 ప్లాట్ నెంబర్ 248, 270 లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విధులను సైతం విస్మరించిన దాఖలాలు కూకట్ పల్లి సర్కిల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికార సిబ్బంది మూసాపేట్ సర్కిల్ పరిధిలో కనపడకపోవడంతో నిర్మాణదారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. కెపిహెచ్బి డివిజన్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణదారుల వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులు మధ్యవర్తులుగా వివరిస్తూ అధికారుల చేతులు తడుపుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అధికారులే కొండంత అండదండలుగా ఉంటూ తమ కిందస్థాయి సిబ్బంది చేత అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నిర్మాణాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మూసాపేట్ సర్కిల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలతో స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న అభివృద్ధి నిరంతరం కుంటు పడుతూ తిరిగి చేపట్టాల్సిన పరిస్థితి దాపురిస్తుందని తక్షణమే ఉన్నతాధికారులు మేలుకొని మూసాపేట్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పిఆర్సిని అమలు చేయాలి

- పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలి
- సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప




**చేవెళ్ల సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని పెండింగ్ డిఎల్‌ఎన్ తక్షణమే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలను టీఎస్ యుటిఎఫ్ చేవెళ్ల కమిటీ సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరారు. 30 నుండి 40 సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ లేకపోవడం బాధాకరమని ఆ కుటుంబం పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. సిపిఎస్ యుపిఎస్ విధానాలు ఏవి కూడా కుటుంబానికి భద్రతను ఇవ్వవు కావున ఓపిఎస్ ను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ... పెండింగ్ బిల్లులను ఉపాధ్యాయులకు చెల్లించాలన్నారు. అన్ని పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కేటాయించవద్దని ఆన్లైన్ పనులు చేయడానికి ప్రత్యేకమైన సిబ్బంది కేటాయించి ఉపాధ్యాయులను తరగతి గదికి పరిమితం చేయాలని అప్పుడే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కిరణ్ మహేందర్ రెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 69వ ఎస్‌జిఎఫ్ పరిగి జోనల్ లెవెల్ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్




**పరిగి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని జడ్పిహెచ్‌ఎస్ నెం.1 పాఠశాలలో 69 వ ఎస్ జి ఎఫ్ పరిగి జోనల్ లెవెల్ యు/14 అలాగే యు/17 బాల, బాలికల కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను పరిచయం చేసుకొని వారితో కలిసి కబడ్డీ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి, శారీరక ఆరోగ్యం పెంపొందుతాయని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రగతి సాధించేందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- ముగిసిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతులు
- మహిళలు, పిల్లలు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించెందుకు చర్యలు
- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అవగాహన ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలి
- ఐసిడిఎస్ తాండూర్ సిడిపిఓ కాంత రావ్
- ఎంపీడీవో విశ్వప్రసాద్



**తాండూర్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** అంగన్వాడి కేంద్రాల పరిధిలో తప్పనిసరిగా పోషన మాసం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఐసిడిఎస్ తాండూరు ప్రాజెక్టు సిడిపిఓ కాంతారావు, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎసిడిపిఓ శ్రీలక్ష్మిలు అంగన్వాడి టీచర్లకుసూచించారు. తాండూరు మండల పరిషత్తు ఆవరణలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా తాండూరు మహిళా శిశు సంక్షేమ శాఖ(ఐసిడిఎస్) ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. గత మూడు రోజులుగా అంతారం, అగ్గనూరు రైతు వేధిక భవనాలలో, అలాగే తాండూర్ ప్రాజెక్టు కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. అంగన్వాడి కేంద్రాల లో నమోదైన పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం అంగన్వాడి టీచర్లు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఈ సెప్టెంబర్ మాసంలో, పోషకాహారం, నీటి పొదుపు, పచ్చదనం, పరిశుభ్రత వంటి అంశాలపై తల్లిదండ్రులకు, ప్రజలకు, అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు పోషక విలువలున్న ఆహారం, సమతుల్య ఆహారం వంటి వాటిపై మహిళలు, పిల్లలు,గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు ఎదుర్కొనే పోషకాహార లోపాలు, రక్తహీనతను నివారించడం కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియజేయాలని చెప్పారు. అలాగే అన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అవగాహన ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. పోషకాహార పదార్థాల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చిన్నారులకు పోషకాహారం అందించడం, గర్భిణి స్త్రీల నమోదు, వైద్య శిబిరాల నిర్వహణ పరిశుభ్రతపై అవగాహన కల్పించాల న్నారు. తదుపరి పోషణ మాసం నిర్వహణలో చేపట్టాల్సిన అంశాలపై సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా దేవాలయంలో స్వచ్ఛభారత్




**యాలాల్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రెండవ రోజు ఈ వివిధ సేవా కార్యక్రమంలో భాగంగా రసూల్ పూర్ హనుమాన్ దేవాలయంలో స్వచ్ఛభారత్ బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గురువారం యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు దేవాలయం ఆవరణంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు ఆలయం చెత్త చెదరాన్ని తొలగించి తొలగించి చీపిరి కట్టలతో శుభ్రపరచడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. వేతనాలు చెల్లించడం గుడి ఆవరణ ప్రాంతాలలో శుభ్రంగా ఉంచేందుకు ఏర్పాటు చేయాలని కోరారు బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు నాయకులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం లభిస్తుందని అన్నారు యలాల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల శివకుమార్ మాట్లాడుతూ ఎంపీ నిధులతో యారాల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కారం చేసేందుకు ఎంపీ నిధుల తో బోర్లను వేయడం జరుగుతుందని అన్నారు నిన్న బుధవారం యాలాల గ్రామంలో ఒక బోరు వేయగా గురువారం మరొక బోరు గ్రామంలో వేస్తున్నామని చెప్పడం జరిగింది మరొక మూడు గ్రామాలకు బోర్లను వేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాములు నాయక్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడుసాయి రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై హైడ్రా జిహెచ్‌ఎంసి అధికారులు అప్రమత్తం

**శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే శేరిలింగంపల్లి డివిజన్ లో ఎటువంటి ప్రమాదపు సంఘటనలు.. ముంపు జరగలేదని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి జలమయమైన ముంపు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పరిశీలించి యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులపై సమీక్షించారు. హైడ్రా, జిహెచ్‌ఎంసీ,జలమండలి, ఎన్డిఆర్‌ఎఫ్ సిబ్బందితో ప్రధాన రహదారులపై నిలిచిన వరదపు నీటిని నాలాలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. హుడా ట్రేడ్ సెంటర్ లో పలు అపార్ట్మెంట్ సెల్లార్ లన్ని వరదపు నీటితో మునిగిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులను పిలిపించి నీటిని తొలగించే చర్యలు చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటి ప్రవాహం లేకుండా వాహనాదారులకు, పాదచెరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాలకు వరద నీరు ప్రవాహం వల్ల ఎటువంటి హాని జరగకుండా తగు ప్రణాళికలు చేపట్టినట్టు తెలిపారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించిన బిజెపి పరిగి మండల నాయకులు




**పరిగి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని సేవా పక్షం సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం రూఫ్ ఖాన్ పెట్ గ్రామంలోని పాఠశాల ఆవరణలో గ్రామ బూత్ ఇంచార్జ్ యం నరేశ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రూఫ్ ఖాన్ పెట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలయ్య, దశరథ్ సమక్షంలో చిత్ర లేఖన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నీరటి అనుసుయా శ్యామ్ అసెంబ్లీ కన్వీనర్ ఐ. నర్సింహ, యస్ .రఘు అలాగే బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిరియాల రాఘవరావు




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మిరియాల రాఘవ రావు, మిర్యాల ప్రీతం ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాల ప్రీతం మాట్లాడుతూ...రంజిత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజా సేవను తన జీవిత లక్ష్యంగా మలిచుకున్నారు. ఆయన అందించిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేష గుర్తింపు పొందాయి. ఇంతటి మంచి హృదయంతో ముందుకు సాగే నాయకుడు మరింత శ్రేయస్సు సాధించాలని కోరుకుంటున్నాం అన్నారు. అలాగే ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం, సంతోషం కలగాలని, ఆయన నాయకత్వంలో ప్రజా సంక్షేమం మరింత విస్తరించాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, ప్రసాద్, త్రినాథ్, సుబ్రహ్మణ్యం, టిల్లు, బబ్లు, చింటూ, రాకేష్ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## సీమెన్స్ ఎనర్జీ కోసం ప్రత్యేక ఉత్పాదక కేంద్రం

- ప్రారంభించిన ఆజాద్ ఇంజినీరింగ్ సీనియర్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ నగరంలోని తునికిబొల్లారంలో సీమెన్స్ ఎనర్జీ సంస్థ అవసరాల కోసం ఆజాద్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను సీమెన్స్ ఎనర్జీకి చెందిన సీనియర్ అధికారులతో ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజినీరింగ్ ఛైర్మన్, సీఈఓలు పీవీఎస్ రాజు, రాకేష్ చొప్దార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ జీఎస్ సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియాస్ ష్మిడ్ట్, జీఎస్‌సీ కమోడిటీ మేనేజ్‌మెంట్ హెడ్ టిమ్ క్లెయిన్‌హెయర్, ఎస్‌ఈ టీఐ ఎస్‌టీజీ కంట్రీ బిజినెస్ సెగ్మెంట్ మేనేజర్ ముదిత్ జైన్, ఎస్‌ఈ టీఐ ఎస్‌టీజీ పి బ్రూనో ప్రొక్యూర్‌మెంట్ హెడ్ మార్టిన్ పొకొర్నీ, మాపా జీఎస్‌సీ గ్లోబల్ కమోడిటీ మేనేజర్ సాషా హాస్, టీఐ ఎస్‌టీజీ కమోడిటీ మేనేజర్ మారెక్ నొవొట్నీ, వడోదరలో ఎస్‌ఈ టీఐ ఎస్‌టీజీ ప్రొక్యూర్‌మెంట్ హెడ్ అమోల్ త్యాగి, జీఎస్‌సీ రీజనల్ కమోడిటీ మేనేజర్ అభయ్‌సింగ్ రౌత్, రీజనల్ సప్లయర్ క్వాలిటీ ఇంజినీర్ ఉత్తమ్ షిండే పాల్గొన్నారు.

## సీమెన్స్ ఎనర్జీ కోసం ప్రత్యేక ఉత్పాదక కేంద్రం

- ప్రారంభించిన ఆజాద్ ఇంజినీరింగ్ సీనియర్ అధికారులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ నగరంలోని తునికిబొల్లారంలో సీమెన్స్ ఎనర్జీ సంస్థ అవసరాల కోసం ఆజాద్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను సీమెన్స్ ఎనర్జీకి చెందిన సీనియర్ అధికారులతో ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజినీరింగ్ ఛైర్మన్, సీఈఓలు పీవీఎస్ రాజు, రాకేష్ చొప్దార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ జీఎస్ సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియాస్ ష్మిడ్ట్, జీఎస్‌సీ కమోడిటీ మేనేజ్‌మెంట్ హెడ్ టిమ్ క్లెయిన్‌హెయర్, ఎస్‌ఈ టీఐ ఎస్‌టీజీ కంట్రీ బిజినెస్ సెగ్మెంట్ మేనేజర్ ముదిత్ జైన్, ఎస్‌ఈ టీఐ ఎస్‌టీజీ పి బ్రూనో ప్రొక్యూర్‌మెంట్ హెడ్ మార్టిన్ పొకొర్నీ, మాపా జీఎస్‌సీ గ్లోబల్ కమోడిటీ మేనేజర్ సాషా హాస్, టీఐ ఎస్‌టీజీ కమోడిటీ మేనేజర్ మారెక్ నొవొట్నీ, వడోదరలో ఎస్‌ఈ టీఐ ఎస్‌టీజీ ప్రొక్యూర్‌మెంట్ హెడ్ అమోల్ త్యాగి, జీఎస్‌సీ రీజనల్ కమోడిటీ మేనేజర్ అభయ్‌సింగ్ రౌత్, రీజనల్ సప్లయర్ క్వాలిటీ ఇంజినీర్ ఉత్తమ్ షిండే పాల్గొన్నారు.

## శ్రీ సూర్య దేవాలయం లో విద్యార్థులకు మెమరీ పవర్ ఔషధం పంపిణీ

జగిత్యాల టౌన్,సెప్టెంబర్18, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టంములోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో 2025 సెప్టెంబర్18 గురువారం రోజున పుష్యమి






నక్షత్రం సందర్భంలో ఉదయం 9.00 నుండి విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంపొందించే మెమరీ పవర్ ఔషధంను ఉచితంగా వితరణ చేశారు ఈ ఔషధాన్ని దాదాపు 30 మంది పిల్లలు స్వీకరించారు అలాగే పుష్యమి నక్షత్రం సందర్భం గా గోమాత పూజ కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమములలో విద్యార్థులు, ఆలయ కమిటీ సభ్యులు, ఫౌండర్,చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వొడ్నాల శ్రీనివాస్, శ్రీధర్, సరోజన, లత, సునీత, శ్రీలత, సరిత, ప్రసన్న, వాణి, చంద్రశేఖర్, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.


## రోడ్లు ఇలా.. ప్రయాణమెలా..?

### గుంతలమయంగా ప్రధాన రహదారులు ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 18,ప్రజాజ్యోతి:

ఇటీవల కురిసిన వర్షాలకు జగిత్యాల పట్టణంలో ని రహదారులు





గుంతలమయంగా మారాయి. ఈ రహదారుల్లో ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడమే కాకుండా వరదలకు రహదారులకు ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి రాత్రివేలల్లో రోడ్డు దిగేప్పుడు ప్రమాదాలకు గురవుతు న్నారు. గమ్యాలకు చేర్చాల్సిన రోడ్లు గగనానికి పంపుతున్నాయి అంటూ వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నాయి.

**మరమ్మతులు చేపట్టాలి:**
**సామాజిక కార్యకర్త గాజుల శ్రీనివాసు**



రోడ్డుపై రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తుంటే సైడ్ తీసుకొని వెళ్లేందుకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. వాహనాల టైర్లు కూడా ఒక్కోసారి కట్ అవుతున్నాయి. అంతంత ఆదాయంతోనే జీవనం సాగిస్తున్న మాకు రోడ్ల డ్యామేజీ వల్ల ఇబ్బందులకు గురవుతున్నాం.భారీ వర్షాల కారణంగా జగిత్యాల పట్టణంలో ని రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారాయి.కాబట్టి అధికారులు వెంటనే స్పందించి రోడ్లు మరమ్మతులు చేపట్టాలి.

## చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

సుల్తానాబాద్, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ):

సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలోని విద్యార్థులకు బీజేపి మహిళా మోర్చా



ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య హాజరై,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి, భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మోడీ నాయకత్వంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకొని, క్రీడారంగంలో సైతం భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపి,తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ,బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా సేవే పక్వాడ అభియాన్ కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా కన్వీనర్ నిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, రమేష్, జిల్లా కోశాధికారి రాజేంద్రప్రసాద్,బిజెపి నాయకులు కొమ్ము తిరుపతి, పవన్, సతీష్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత టెక్నికల్ కోర్సుల్లో ప్రావీణ్యం సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 18,ప్రజాజ్యోతి






జగిత్యాల ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు గురువారం సర్టిఫికేట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై, విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల కరీంనగర్ రహదారి నుంచి కేవలం 850 మీటర్ల దూరంలో టిఆర్ నగర్ వద్ద రూ. 5 కోట్లతో ఐటిఐ నూతన భవనాన్ని ఏర్పాటు చేశామని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగ భద్రత ఉండే టెక్నికల్ కోర్సుల్లో ఎప్పటికప్పుడు అధునిక టెక్నాలజిని నేర్చుకుని నిలదొక్కు కోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం అంతట టెక్నికల్ ఉన్న వర్కర్స్ కొరత ఉందన్నారు. కావున యువత అంతా ఒకే మూస పద్దతిలో ఉండే ఉద్యోగాలే కాకుండా టెక్నికల్ రంగాల్లో ఉండే వారికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుందని, అలాంటి టెక్నాలజీ ని నేర్చుకుని ముందుకు వెళ్లితే భవిష్యత్తు ఉంటుందన్నారు. బయటి దేశాలకు పోయి లెబర్ పని చేసే కంటే స్వంత ఊళ్లో టెక్నికల్ విద్యను నేర్చుకుని పని చేసుకుంటే మంచి ఉపాధి లభిస్తుందన్నారు. మీ ఆసక్తిని బట్టి నూతన అవిష్కరణలపై దృష్టి పెట్టాలని, కాలానికి అనుగుణంగా అప్గ్రేడ్ అయితేనే పోటీ ప్రపంచంలో తట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆది శీనన్న బర్త్డే వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి):





శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాయకులు జనహృదయనేత అభివృద్ధి ప్రాదాత,నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చడంలో ముందున్న నాయకులు అన్ని వర్గాలను కలుపుకపోయే ఆది శ్రీనన్న జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అగ్రహారం జోడు అంజనేయ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు అర్చన కార్యక్రమం నిర్వహించి తధానంతరం నంది కమాన్ వద్ద కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిపారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండలం కాంగ్రెస్ పార్టి జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ అర్బన్ మండల సెల్ అధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు అభిమానులు పెద్దఎత్తున పాల్గొని పుట్టినరోజు వేడుకలు విజవంతంగా నిర్వహించారు

## జిల్లాలో సైబర్ నేరాల నియాంత్రణే లక్ష్యంగా సైబర్ వారియర్లు పనిచేయాలి

**ప్రతిభ కనబర్చిన సైబర్ వారియర్లకు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందజేత అందజేస్తాం: జిల్లా ఎస్పీ మహేష్ గితే**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**

జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో కృషి చేసినసైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, శ్రీకాంత్ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్,రాజశేఖర్ వేములవాడ రూరల్, వెంకటరమణ సిరిసిల్ల టౌన్ , లకు ప్రశంశ పత్రాలు, ప్రోత్సాహకాలు అందించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ సైబర్ క్రైమ్ దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమని,భవిష్యత్లో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్కరించేలా సైబర్ వారియర్లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఎన్సీఆర్పి




పోర్టల్ గాని,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ను అవమానపరిచిన జిల్లా కలెక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### బీసీ, దళిత సంఘాల డిమాండ్

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను అవమానపరిచి అగౌరపరచినందున అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాలుమరియు దళిత సంఘాలు గురువారం రోజున



డిమాండ్ చేశాయి, కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గడ్డం నరసయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, పద్మశాల సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాసు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాగుల రాములు, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు కంసాల మల్లేశం , బీసీ సేన జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీణ్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ లు గురువారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలియజేసి మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఫోటోకాల్ పాటించకుండా మధ్యలోనే వచ్చి తన కారు సైరన్ సౌండ్ మోగించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజా పాలన దినోత్సవాన్ని అగౌరపరిచి అవమానించారన్నారు, ఉద్దేశపూర్వకంగా ఒక బీసీ బిడ్డ ఆయన ఆది శ్రీనివాసును ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచిన కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆది శ్రీనివాస్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు , చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎస్పీ గారికి ఫిర్యాదు చేసినామన్నారు పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారన్నారు, ఆది శ్రీనివాస్ పై జరిగిన అవమానం యావత్తు బీసీ లకు జరిగిన అవమానంగా మేము భావిస్తున్నామన్నారు, చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పర్ష హన్మాండ్లు,గడ్డం నరసయ్య, కత్తెర దేవదాసు , బొప్ప దేవయ్య , చొక్కాల రాము, గోలి వెంకటరమణ, రాగుల రాములు ,పంబాల దేవరాజు,రాగుల జగన్ ,బట్టు ప్రవీణ్ ,తడక కమలాకర్, కంచర్ల రాజు , రవీందర్, మల్లేశం ,ఇల్లంతకుంట తిరుపతి, నల్ల శ్రీకాంత్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఎనిమియా పరీక్షలు

జగిత్యాల రూరల్,సెప్టెంబర్18,ప్రజాజ్యోతి.

ఇండియన్ మెడికల్అసోసియేషన్ జగిత్యాల్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల్ రూరల్ మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపూర్ విద్యార్థినులకు ఉచితంగా




ఎనిమియా రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మెడిసిన్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ కోశాధికారి డాక్టర్ సుధీర్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ శ్రీలత డాక్టర్ సుమన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 18,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డా.





సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వస్తి నారి స్వస్తి పరివార్ అభియాన్ మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి మహిళలు కుటుంబ బాధ్యతలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పురపాలిక చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్ , వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి

వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుక్షణం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకొని ప్రజల కోసం పరితపించే నాయకుడు ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ రాజన్న ఆలయ అభివృదే లక్ష్యంగా పనిచేస్తున్న ఆది శీనన్నకు ఆ రాజన్న ఆశీస్సులు నిండుగా ఉండి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో విరాజిల్లాలి అని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నాము అని అన్నారుబిఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా విభాగం విద్యార్థి విభాగం యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పాఠశాలలో పింక్ డే నిర్వహణ

**ఎల్లారెడ్డిపేట(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 18:**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని విద్యార్థుల ఉపాధ్యాయుల చేత గులాబీ రంగు




దినోత్సవం (పింక్ డే) నిర్వహించారు. పింకు రంగు దుస్తులచే విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరయ్యారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ మహిళల్లో వచ్చే బెస్ట్ క్యాన్సర్ ,పట్ల అవగాహన పెంచడానికి పింకుడేను నిర్వహిస్తారని క్యాన్సర్లను కలగజేసే ఆహార పదార్థాలను ఇక్కడ జంగ్ ఫుడ్ ను విద్యార్థిలు ఎవరో తీసుకోరాదని అవగాహన కల్పించారుపిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. పింక్ రంగు, ప్రేమ ,దయా ,సానుకూలత భావనకు మరియు శ్రీ తత్వానికి ప్రతీకగా భావిస్తారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో అక్టోబర్ మాసంలో పింక్ మాసంగా పిలుస్తారని. వివిధ ఉత్సవాలు జరుపుకుంటారని, వారు ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి, ఉపాధ్యాయులు గౌతమి ,మానస ,మధు ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబానికి మువ్వా పరామర్శ

సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని పాకల గూడెం గ్రామపంచాయతీలో గల సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన ధారావత్ మహేష్ ఇటీవల పిడుగుపాటుకు



మృతిచెందినాడు. గురువారం ఆయన దశదినకర్మ కావడంతో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు వారి స్వగృహానికి వెళ్లి,మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. చేతికి అంది వచ్చిన కొడుకు అకాలమృతి చెందటం బాధాకరం అని, ప్రకృతి మీ కుటుంబానికి మంచి వ్యక్తిని తీసుకెళ్లిందని, కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేసినారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో పొంగులేటి అభిమానులు, మువ్వా అభిమానులు ఉన్నారు.

## సిడిఏ సంస్థ ఉచిత చేతిపంపుల ప్రారంభం

కల్లూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి
కల్లూరు మండల పరిధి చంద్రుపట్ల, పేరవంచ గ్రామాల్లో సి డి ఏ సంస్థ 1.60/-రూ. వ్యయంతో ఉచిత చేతి పంపులు నిర్మించారు. వెల్స్ ఫర్ లైఫ్ సంస్థ చైర్మన్ మైకేల్ వైజర్ సి డి ఏ సంస్థ కార్యదర్శి పి. ఎనోష్ కుమార్ ప్రారంభించారు. గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్స్, ఎన్టీఆర్ కాలనీ ప్రజల మంచినీటి కొరత గుర్తించి సి డి ఏ సంస్థ కార్యదర్శి ఎనోష్ కుమార్ ఉచిత





చేతిపంపులు ఏర్పాటు చేశారు. తమ కాలనీ మంచినీటి సమస్య పై స్పందించి ఆర్థిక చేయూత అందించిన సి డి ఏ సంస్థ వారికి పూలమాల సత్కరించి పట్టు వస్త్రాలతో సన్మానించారు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటంనేని వెంకటేశ్వరరావు, మాగంటి ప్రభాకర్ రావు, వల్లపనేని రవి, డేవిడ్ రాజ్, తాళ్లూరి సుమన్, గొల్లమందల ప్రసాద్, బొక్క వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య, మాగంటి నగేష్, పూర్ణచంద్రరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. కాకర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల దమయంతి ఇటీవల మృతి చెందగా, మదర్ తెరిసా నాయుడు వెంకటేశ్వరరావు వారి తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా వారి దశదినకర్మ కావటంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. అదేవిధంగా మంత్రి శిష్యులు చల్లగుళ్ళ పుల్లయ్య అనారోగ్యంగా ఉండటంతో వారికి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గాదె చెన్నారావు,చలసాని సాంబశివరావు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## డ్యాని ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభించిన ఎస్సై హరిత

కల్లూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:
కల్లూరు పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం రోడ్డు ప్రతాప్ మీసేవ ఎదురుగా డ్యాని ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి



కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి హరిత ముఖ్య అతిథిగా హాజరై ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్లర్ దిన దిన అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు, యజమాని కె. రాజాని అభినందించారు. అనంతరం రాజా మాట్లాడుతూ కల్లూరు మండల ప్రజలకు వివాహాది శుభకార్యములకు అన్ని కంపెనీల ఐస్ క్రీమ్స్ ఆరోగ్యకరమైన శీతల పానీయాలు మా వద్ద సరసమైన ధరలకు ఆర్డర్ల పై హోమ్ డెలివరీ చేయబడును, ఈ కార్యక్రమంలో పాస్టర్ సత్యా నంద, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి: మంత్రి తుమ్మల

**సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు**

**సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు**

**నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ



సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని,



దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామా లను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రివర్యులతో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న అటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు.వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు మదర్ తెరిసా కళాశాల అధినేత చలసాని సాంబశివరావు,గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,గొల్లమూడి మధు, కాంగ్రెస్ నాయకులు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# కలుషిత నీరు తాగి అవస్థలు పడుతున్న విద్యార్థులు

**పాఠశాలలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లేకపోవడంతో విద్యార్థులకు నీటి కష్టాలు**

**పాఠశాలలో ఉన్న చేతి పంపు నుంచి వస్తున్న కలుషిత నీరే వారి దాహార్తిని తీరుస్తుంది**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్నారు కనీసం మంచినీళ్లు ఇవ్వడం లేదు**

**ప్రభుత్వ తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు ఆగ్రహం**




**చంద్రుగొండ, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి:** ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రభుత్వ పాఠశాలల తలరాతలు మారడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చిన ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడిపిస్తున్నామని



చెప్పుకునే పాలకులు కనీసం విద్యార్థులు తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది అంటే దీనికి కారణం ఎవరు..? పాలించే పాలకుల...? ప్రభుత్వ అధికారుల..? అని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థిని విద్యార్థులకు, తిప్పలు తప్పడం లేదు.. గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిర్మాణం అసంతృప్తిగా వదిలేశారు విద్యార్థులు తాగేందుకు కనీసం నీరు దొరకకపోవడంతో మంచినీటి కోసం విద్యార్థులు అల్లాడిపోతున్నారు. పాఠశాలలో ఉన్న చేతి పంపు ద్వారా వస్తున్న నీటిని తాగి కడుపు నింపుకునే దుస్థితి ఏర్పడింది. ఆ చేతి పంపులో సైతం నీరు మురికిగా, కలుషితమై, వస్తున్న కూడా చేసేదేమీ లేక ఆ నీటిని తాగి దాహార్తిని తీర్చుకుంటున్నారు. దీంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. దీంతో దగ్గు జలుబు జ్వరం దురద వంటివి వ్యాప్తి చెంది అనారోగ్యాల పాలవుతున్నారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పాఠశాలలో టాయిలెట్లు, మరుగుదొడ్లు, కూడా అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థుల బాధలు వర్ణనాయితం, అలాగే పాఠశాల ప్రాంగణంలో క్రీడలు నిర్వహించుకునేందుకు క్రీడా ప్రాంగణం సరిగా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలు నిర్వహిస్తున్నప్పుడు దెబ్బలు తగిలి గాయాలు పాలు అవుతున్నారు. దీంతో వారు కూడా క్రీడలపై ఆసక్తి కనబరచడం లేదు.. దీనికి తోడు పాఠశాలకు కోతులు బెడద కూడా అధికంగా ఉంది పిల్లలు భోజనం చేసే సమయంలో కోతులు సైతం దాడులు చేస్తున్నాయి దీంతో విద్యార్థులు భోజనం చేయాలంటేనే జంగుతున్నారు. పాఠశాల ప్రహరీకి సోలార్ నిర్మాణం చేపడితే కోతుల బెడద తగ్గుతుందని విద్యార్థులు అంటున్నారు. ఇలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక సమస్యల నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పాఠశాలపై ప్రత్యేక దృష్టిసారించి తక్షణమే విద్యార్థులకు త్రాగేందుకు డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, టాయిలెట్లు, మరుగుదొడ్లు, పాఠశాలకు



సోలార్ విద్యుత్, విద్యార్థులు ఆడుకునే విధంగా క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం ఉప్పల్ రెడ్డి ని వివరణ కోరగా.. నేను ఇటీవలే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో 320 మంది విద్యార్థులు, 20కి పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరికీ తాగేందుకు డ్రింకింగ్ వాటర్ పాఠశాలలో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అయినా కూడా ప్రతిరోజు బయట నుంచి 200 లీటర్లు మినరల్ వాటర్ ను కొనుగోలు చేస్తున్నామన్నారు. అయినా కూడా విద్యార్థులకు అవి సరిపోవడం లేదు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని. త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వరరావు

ఇల్లందు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:
రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను గురువారం హైదరాబాద్ లోని ఆమె స్వగృహంలో ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కార్పొరేషన్ కృషి చేయాలని కోరారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు పెద్దఎత్తున నిధులు సమకూర్చి, వారి భవిష్యత్తు



ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. పేద కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్ అందించడంలో, వ్యాపార పరమైన రుణాలు మంజూరు చేయడంలో కార్పొరేషన్ చురుకుగా వ్యవహరించాలని కోరారు. తను చెప్పిన అంశాలపై చైర్మన్ కల్వ సుజాత సానుకూలంగా స్పందించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఆర్యవైశ్య జిల్లా ఇంచార్జ్ బాధ్యతలులను అప్పగించాలని వినతి పత్రం అందజేశారు. తనకు జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు ఇస్తే జిల్లా మొత్తం పర్యటించి పేద ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జాతీయ రహదారిపై కెమికల్ లారీ బోల్తా

టేకులపల్లి,సెప్టెంబర్18,. ప్రజాజ్యోతి:
మండలంలోని బొమ్మనపల్లిలో 930 పి జాతీయ రహదారిపై కర్నూల్ నుంచి భద్రాచలం వెళ్తున్న కెమికల్ లారీ గురువారం అదుపుతప్పి బోల్తాపడింది.ఇల్లందు నుంచి కొత్తగూడెం వెళ్లే రహదారి గుంతల మాయం గా మారడంతో వాహనం అదుపు తప్పి ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలుపుతున్నారు. రోడ్డు ను మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# పోషణ ఆహారంతో పటిష్ట విద్యను అందించాలి

### తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కమలాదేవి

తొర్రూరు, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి )
అంగన్వాడి కేంద్రాలలో బలవర్ధకమైన పోషణ ఆహారంతో పాటు నిర్దిష్టమైన విద్యను అందించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కె.కమలాదేవి అన్నారు. తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర,నెల్లికుదురు మండలాల అంగన్వాడి టీచర్లకు పోషణ్ బి-పడాయి బీ,పోషణ మాసం పేరిట డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో మూడురోజుల



పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా సిడిపిఓ కె.కమలాదేవి మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదపడుతుందని, చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు.ఐదేళ్ల లోపు పిల్లలందరికీ అంగన్వాడి కేంద్రాలలో మంచి పోషణ సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. చిన్నారుల ఎదుగుదల మహిళల ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరిగే ఈ పోషణ మాసంలో అంగన్వాడీ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య-పోషకాహారంపై చర్చలు, ప్రదర్శనలు, ప్రమాణ స్వీకారాలు నిర్వహించనున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ లు విజయలక్ష్మి,బి.సంకీర్తన, సూపర్వైజర్లు మల్లేశ్వరి, శ్రీదేవి, శోభ, గౌసియా, సునీత, నాగమణి,సమన్వయకర్త నడిగడ్డ అశోక్, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా పట్టించుకోరా?

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ తీర్పుపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆందోళనల నేపథ్యంలో అప్పటి ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేస్తే ట్రిబ్యునల్ తీర్పుపై స్టే వచ్చింది. 2014లో తెలంగాణ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు స్టే



కొనసాగించేలా చర్యలు చేపట్టింది. సుప్రీం కోర్టు స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తోంది. నిన్న కర్ణాటక ప్రభుత్వం అల్మట్టి ప్రాజెక్టు విస్తరణ కోసం లక్షా 33 వేల ఎకరాల భూ సేకరణ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. ఈ భూ సేకరణ కోసం రెండేళ్లలో రూ. 70 వేల కోట్లు- ఖర్చు పెట్టాలని కర్ణాటక లక్ష్యంగా పెట్టు-కుంది. కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. కర్ణాటక అల్మట్టిపై నిర్ణయం తీసుకుని రెండు రోజులు అవుతున్నా సీఎం రేవంత్ రెడ్డి ఇంకా స్పందించలేదు. సుప్రీంకోర్టు స్టే పెండింగ్లో ఉండగానే కర్ణాటక అల్మట్టి ఎత్తు పెంచడానికి తీసుకున్న నిర్ణయంపై తక్షణమే మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. కృష్ణా నదిలో ఒక్క నీటి చుక్కను వదలుకోమని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఓ సమీక్ష సమావేశంలో చెప్పారు. మరి కర్ణాటక అక్రమంగా అల్మట్టి ఎత్తు పెంచుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ కర్ణాటక నిర్ణయంపై స్పందించారు. అల్మట్టి ఎత్తు పెంచితే తమ రాష్ట్రంలోని రెండు జిల్లాలు సాంగ్లీ, కొల్హాపూర్ జిల్లాల్లో ముంపు ఉంటు-ందని మహారాష్ట్ర సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అల్మట్టి ఎత్తు పెంపును ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని అడ్డుకుని తీరుతామని ఫడ్నవీస్ హెచ్చరించారు అని వినోద్ కుమార్ గుర్తు చేశారు. కేసీఆర్పై ద్వేషమే తప్ప రేవంత్ రెడ్డికి కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం చేయాలని లేదు. కేసీఆర్ పట్టు-దలతోనే సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్లో వాదనలు జరుగుతున్నాయి. కేసీఆర్ కృష్ణా ట్రిబ్యునల్ కోసం 33 లేఖలు కేంద్ర ప్రభుత్వానికి రాశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తగ్గించారని కేసీఆర్పై రేవంత్ రెడ్డి పదే పదే నిందలు వేస్తున్నారు. నిన్న కూడా సెప్టెంబర్ 17 వేడుకల ప్రసంగంలోనూ కేసీఆర్పై రేవంత్ రెడ్డి విషం చిమ్మారు. తెలంగాణ ఏర్పడ్డ నెల రోజులకే కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు- కోసం లేఖ రాశారు. కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు-ను మహారాష్ట్ర, కర్ణాటక వ్యతిరేకించినా కేసీఆర్ మాటనే చివరకు నెగ్గింది. కేసీఆర్పై నిందలు మాని అల్మట్టిపై కర్ణాటక దూకుడును రేవంత్ రెడ్డి అడ్డుకోవాలి. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకే రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారా..? రేవంత్ రెడ్డి ఇప్పటి-కై-నా సుప్రీంకోర్టులో కర్ణాటకకు వ్యతిరేకంగా కంటెంప్ట్ పిటిషన్ వేయాలి. అల్మట్టి ఎత్తు పెరిగితే తెలంగాణకు భారీ నష్టం వాటిల్లుతుంది.. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించాలి అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): పిల్లలకు వారసత్వంగా ఆస్తులు కాకుండా విలువలు, సంప్రదాయాలు, దేశభక్తిని నేర్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కన్నవారిని, కన్నపిల్లలను, జీవిత భాగస్వామిని చంపుకుంటున్న ఘటనలు కలచివేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన విలువలే మనల్ని ఇలాంటి దురాగతాల నుంచి కాపాడతాయని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవం, దేశభక్తి విలువల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా వదిలివేశామని ఈటల రాజేందర్ అన్నారు. ఆత్మగౌరవం కోల్పోయి వచ్చే ఏ పదవి అయినా విలువలేనిదని ఆయన స్పష్టం చేశారు. స్వయంపాలన కోసమే తాము 20 ఏళ్లలో ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచామని గుర్తు చేసుకున్నారు. . ఈ ఘటనలు ఎక్కడో జరుగుతున్నాయని అనుకోవద్దని, అవి మన ఇంటి గడపను కూడా తట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. మహనీయుల విగ్రహాలను స్థాపించడం, జయంతులు, వర్ధంతులు చేసుకోవడం కేవలం దండ వేయడానికి మాత్రమే కాదని, వారి చరిత్రను భావితరాలకు అందించడం కోసమని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తుచేస్తూ, భారత స్వాతంత్ర్యం కోసం లక్షల మంది చేసిన పోరాటాలను, త్యాగాలను ఆయన కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి మాట్లాడుతూ, ఆయన గొప్ప మేధావి అని, తన ప్రాణం భారత జాతి విముక్తి కోసమేనని పోరాడారని ప్రశంసించారు.

# జర్నలిస్టుల సమస్యలపై సర్కారు ధ్వంద వైఖరి

**కమిటీలు, కొత్త పాలసీల పేరుతో కాలయాపన**

**తక్షణం పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

ఎల్బీ నగర్, సెప్టెంబర్ 18:
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, కమిటీలు, కొత్త పాలసీల పేరుతో ఊరిస్తూ కాలయాపన చేస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య విమర్శించారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని పదే పదే చెప్పడమే తప్ప,అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరగా ఏం చేశారో, ఎక్కడ అండగా ఉన్నారో పాలకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఎల్బీనగర్ లో ఇటీవల ఎన్నికైన పలువురు డబ్ల్యూజేఎఫ్ కమిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు వైద్యం అందిస్తున్నారా? ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పట్టించుకోవడం లేదని, జర్నలిస్టులపై దాడులు చేసిన ప్రజాప్రతినిధులను రక్షిస్తున్న పోలీసులు తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.



జర్నలిస్టులకు సహాయం అందుతుందా? జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నా పట్టించుకుంటున్నారా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా... ఇంత వరకు కొత్త అక్రిడిటేషన్ కార్డులిచ్చారా? చిన్న, మధ్య తరహా పత్రికలను ఏంప్యానల్ చేశారా జర్నలిస్టులకు అవార్డులు కాదు కదా, కనీసం సమయానికి ఆర్థికంగా ఆదుకుంటున్నారా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నా,అక్రమ కేసులు బనాయిస్తున్నా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని, దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని అన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం కాలం నుంచి వేచి చూస్తున్నాయని, కనీసం ఈ ప్రభుత్వ అయినా ఎంప్యానెల్ చేయడంలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే అనుసరిస్తుందని, అందులో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వంలో అక్రెడిటేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని, వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండేండ్లు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమని



అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప, చేసింది శూన్యమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అక్రెడిటేషన్ల జారీకి ప్రభుత్వం కొత్త పాలసీతో జీవో తీసుకురాబోతుందని, కొత్త జీవో ద్వారా అక్రెడిటేషన్ కార్డులను భారీగా తగ్గించబోతున్నట్లు తెలుస్తుందని, అదే జరిగితే వెంటనే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రతిపాదిత సభ్యుడు సానెం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రషీద్, అడ్వయిజర్ కిరణ్ తదితరులతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**ఆగ్రహించిన ప్రజలు**

**అటవీ శాఖ కార్యాలయం ముట్టడి**

**బైఠాయించి ధర్నా..**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. గురువారం సాయంత్రం అటవీ ప్రాంతం నుంచి ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను తీసుకు వస్తున్న రెండు ట్రాక్టర్ల ను అటవీశాఖ అధికారులు



పట్టుకొని కార్యాలయానికి తరలించారు. దీంతో అటవీశాఖ అధికారులకు గ్రామస్తులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీం తో ఆగ్రహించిన గ్రామస్తులు స్థానిక అటవీశాఖ కార్యాల యాన్ని ముట్టడించారు. అటవీ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అటవి శాఖ అధికారులకు, గ్రా మస్తులకు తీవ్ర వాగ్వాదం చో టుచేసుకుంది. డిప్యూటీ రేంజ్ అధికారి చందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఈ ట్రాక్టర్లను పట్టుకు న్నారు. డిప్యూటీ ఎఫ్ఆర్ వో నువ్వు సస్పెండ్ చేయాలని గ్రా మస్తులు



డిమాండ్ చేస్తూ అ టవీశాఖ కార్యాలయం ఎదుట బటాయించారు. డిప్యూటీ ఎఫ్ ఆర్ఓ చందర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డాక్టర్ వాటిని వది లి వేసే వరకు ఇక్కడ నుంచి కదలమంటూ భీష్మించుకొని కూర్చున్నారు. అటవీ శాఖ అ ధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే కొందరు నాయకులు అందరూ ఏకమై కల్పించుకుని ఈ ఘటనను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెచ్చుకున్న ఇసుకను వదలా లని ఎమ్మెల్యేలు డిప్యూటీ ఎఫ్ ఆర్ఓ కు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఎమ్మెల్యేలు చెప్పినా, ఎంపీలు చెప్పినా వదుల బో మని డిప్యూటీ ఎఫ్ఆర్ఓ చం దర్ రెడ్డి కరా కండిగా చెప్పడం తో ఫారెస్ట్ కార్యాలయం ఎదు టనే వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కు దిగారు. స్థానిక ఎ స్సై పూజ కల్పించుకుని గ్రామ స్తులను మెప్పించి ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేసిన ప్పటికీ వారు ఏమాత్రం విన కుండా అక్కడే బైటాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టా రు. రాత్రి 9 గంటల వరకు కూ డా ఎలాంటి స్పందన రాక పో వడంతో ధర్నా చేస్తూనే ఉన్నా రు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తప్పనిసరి అవసరమని, అను మతులు ఇవ్వాలని వారు డి మాండ్ చేశారు. ఇసుక ట్రాక్టర్ల ను వదిలి వరకు ఆందోళన విర మించేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు.

# దసరా ప్రయాణికులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ-జీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ



తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ, దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ-జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్సైట్ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్లో విచారించవచ్చు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

డోర్నకల్/ సీరోల్
సెప్టెంబర్.18 ప్రజా జ్యోతి:
పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి



చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని బాలుర, బాలికల వసతి గృహాలను ,విద్యార్థులకు సంబందించిన స్టడీ మెటీరియల్ ను, చుట్టూ పరిసరాలు పరిశీలించారు. చుట్టుప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, త్రాగు నీరు, తదితర వాటిని తనిఖీ చేసారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థుల్లో పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై పట్టు సాదించేలా కంప్యూటర్ విద్యనూ బోదించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసుకుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని అందుకోసం పాఠశాల ప్రాంగణంలో అనువైన స్థలాలను గుర్తించి చదును చేసి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవమని, విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు.
ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట సీరోల్ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ పున్నంచందర్, ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ సంతోష్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారి, ఆర్.ఐ లు సుమతి, శ్రావణి, గ్రామ పాలన అధికారి వీరస్వామి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ప్రోటోకాల్ విస్మరించిన సిరిసిల్ల కలెక్టర్

హైదరాబాద్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. బుధవారం ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జెండా ఆవిష్కరణ సమయానికి హాజరు కాకపోవడంతోపాటు- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు స్వాగతం పలకడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించారు. ఈ విషయంపై బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవోకు ఆది శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహరించిన తీరును సర్కార్ తప్పుబట్టింది. రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నారని సర్కార్ సీరియస్ అయింది.ఓ భూ నిర్వాసితుడి విషయంలోనూ నిన్న కోర్టు ఆయనకు వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు(గురువారం) జిల్లావ్యాప్తంగా ఆది శ్రీనివాస్కు మద్దతుగా నిరసన తెలిపారు బీసీ సంఘాల నేతలు. ఈ మేరకు కలెక్టర్ సంజయ్ ఝాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీ-సులు జారీ చేశారు.

# డిపి స్కూల్లో విద్యార్థిపై తోటి విద్యార్థుల దాడి

మొదటిపేజీ తరువాయి..

ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. కొత్తపేటకు చెందిన విద్యార్థి(14) నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆగస్టు 29న పుట్టినరోజు కావడంతో.. తోటి విద్యార్థులు మధ్యాహ్నం విరామ సమయంలో సరదాగా చేసిన చేష్టలతో ఆ విద్యార్థి మర్మంగానికి గాయమై రక్తస్రావమైంది. పిడిగుద్దుల ధాటికి రక్తం కారుతున్నా.. తోటి విద్యార్థులు వదల్లేదు. విషయం తెలిసి ప్రిన్సిపల్ ఆ విద్యార్థిని ఆసుపత్రికి తరలించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు మెరుగైన వైద్యం కోసం బంజారాహిల్స్లోని ఆసుపత్రికి తరలించారు. విద్యార్థికి శస్త్ర చికిత్స చేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఘటనపై కుటు-ంబ సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ బాధ్యులైన విద్యార్థులు, పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని నాచారం సీఐని బదిలీ చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967